నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 4-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 51 పేజీలు:6 వెల: రూ.1/-

కుటుంబ పాలనకు మరో అవకాశం ఇవ్వొద్దు: మోడీ

నిజామాబాద్ అక్టోబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీవ్యాఖ్యానించారు. తెలంగాణలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మంగళవారం నాడు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన జనగర్జన సభలో మోదీ మాట్లాడుతూ.. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఆస్పత్రులు, రైల్వేలైన్లు నిర్మిస్తున్నాం. ఎన్టిపిసి తో రాష్ట్రంలో 4 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. ఎన్టిపిసి పవర్ ప్లాంట్‌తో తెలంగాణలో ఎంతో మార్పు రానుంది. పెద్దపల్లి ఎన్టిపిసి పవర్ ప్లాంట్‌ను శరవేగంగా పూర్తిచేశాం. ఎన్టిపిసి ప్లాంట్ నుంచి తయారయ్యే విద్యుత్‌లో.. అధిక భాగం తెలంగాణకే కేటాయిస్తాం. ఎన్టిపిసి ప్లాంట్ శంకుస్థాపన చేసింది నేనే.. ప్రారంభించింది నేనే.మా గ్యారంటీలకు ఇదే నిదర్శనమని మోదీ వ్యాఖ్యానించారు.

ఇది మా వర్క్ కల్చర్

తెలంగాణకు అండగా ఉంటాం. ఇక్కడి ప్రజల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. బీజేపీ ప్రభుత్వంశంకుస్థాపనలే కాదు.. ఆ పనులను కూడా సకాలంలో పూర్తి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. తెలంగాణ ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు మేము కృషి చేస్తున్నాం. త్వరలో భారతీయ రైల్వే 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ అవుతుంది. ఇది మా వర్క్ కల్చర్ అని చెప్పారు. బీబీ నగర్‌లో నిర్మిస్తున్న ఎయిమ్స్ భవనం పనులు చాలా తొందరగా పూర్తవుతున్నాయని.. ప్రజలంతా మేము చేసిన పనులను చూస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

నేడు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీపర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణలో 20 క్రిటికల్ కేర్ బ్లాకులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను మోదీ జాతికి అంకితం చేశారు. మనోహరాబాద్-సిద్దిపేట రైల్వేలైన్, సిద్దిపేట-సికింద్రాబాద్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు.

ఎన్డీఏలో చేరతానని సీఎం కేసీఆర్ వెంటపడ్డారు.. కానీ ఆ ప్రతిపాదనను తాను ఒప్పుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీసంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నికల తర్వాత కేసీఆర్ ఢిల్లీ వచ్చి కలిశారు. తెలంగాణ పాలన పగ్గాలు మంత్రి కేటీఆర్‌కు ఇస్తానని కేసీఆర్ చెప్పారు. కేటీఆర్‌ను ఆశీర్వదించాలని కేసీఆర్ కోరారు. ఇది రాజరికం కాదు.. ప్రజాస్వామ్యమని కేసీఆర్‌తో చెప్పా. మీరేమైనా రాజులా అని నేను ప్రశ్నించా. ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని చెప్పా. బీఆర్ఎస్తో పొత్తు పెట్టుకోబోమని కేసీఆర్‌కు తేల్చి చెప్పా. నాటి నుంచి నా కళ్లలోకి చూడ్డానికి కూడా సీఎం కేసీఆర్ భయపడుతున్నాడు" అని మోదీ హెచ్చరించారు..

అవసరం తీరాక కేసీఆర్ ప్రవర్తన మారింది..

కేసీఆర్ గతంలో హైదరాబాద్ఎన్నికలపుడు నాతో అప్యాయంగా ఉన్నాడు. ఆర్భాటంగా స్వాగతం పలికాడని ప్రధాని మోదీ అన్నారు. "ఇప్పుడేమైంది? మా అవసరం తీరాక ఆయన ప్రవర్తన మారిపోయింది. మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదు. తెలంగాణను ఓ కుటుంబం దోచుకుంటోంది. ఎంతోమంది బలిదానాలతోనే తెలంగాణసాకారమైంది. తెలంగాణ వచ్చాక ఒక కుటుంబమే బాగుపడింది. కేసీఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కేసీఆర్, ఆయన కుమారుడు... ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. కేంద్రం ఇచ్చిన నిధులనూ బీఆర్ఎస్ దొచుకుంటోంది. కుటుంబ పాలనకు ప్రజలు మరో అవకాశం ఇవ్వొద్దు. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా దోపిడీ చేస్తున్నారు. ఉద్యోగాల్లో అసలైన యువతకు అవకాశం రావడం లేదు. నమ్మకం ఉంచి టి.బీజేపీకి అవకాశం ఇవ్వండి. బీఆర్ఎస్ దోచుకున్నదంతా కక్కిస్తా" అని మోదీ పేర్కొన్నారు.

వాళ్లిద్దరూ తెరచాటు ఒప్పందాలు చేసుకున్నారు..

తెలంగాణ ప్రజల్లో చాలా టాలెంట్ ఉంది. కరోనాకు మందు కనిపెట్టారని మోదీ చెప్పారు. "నిజాం నవాబులు హైదరాబాద్‌ను వదలకపోతే ఒకే ఒక్క గుజరాతీ బిడ్డ వల్లబాభాయ్ పటేల్ వారిని తరిమేశారు. ఈ రాష్ట్రంలో కుటుంబ పాలన అవసరం లేదు. వేలాది మంది బలిదానం చేసి సాధించిన రాష్ట్రాన్ని ఒకే కుటుంబం కబ్జా చేసింది. ఇక్కడి ప్రజల కలలను తుంచేశారు. కాంగ్రెస్ వారితో కూడా అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ ఒకసారి అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌తో సంబంధం ఉంది. వాళ్లిద్దరు తెరచాటు ఒప్పందాలు చేసుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్, బీఆర్ఎస్(అనీనిణతీవబబ, ;ఖీూ)కు ఇలాగే చీకటి ఒప్పందాలు జరిగాయి. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణకే వినియోగిస్తున్నారు. రైల్వే, ఆరోగ్య పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం చేశాం. నిజామాబాద్ మహిళలు, రైతులకు ధన్యవాదాలు. మీరు ఇచ్చిన అపురూప స్వాగతంతో ధన్యుడిని. ఈ ఎన్నికల్లో నారీ శక్తి చూపించాలి. మీ ఓట్ల బలంతో వాళ్లు బలవంతులు అయ్యారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

జిగిత్యాలకు కోకాకోలా, పెప్సీ కంపెనీలను తీసుకొస్తాం : మంత్రి కేటీఆర్

జగిత్యాల, అక్టోబర్ 3: జగిత్యాల జిల్లాలోని మామిడి రైతులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ శుభవార్త చెప్పారు. మామిడి రైతులను దృష్టిలో ఉంచుకొని జగిత్యాలకు పెప్సీ, కోకాకోలా కంపెనీలను తీసుకొచ్చి మేలు చేస్తాం. ఆ బాధ్యత తనది అని కేటీఆర్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లాలో ఎస్పీ కార్యాలయం, డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్రంలో అతిపెద్ద డబుల్ బెడ్రూం కాలనీ జగిత్యాల నియోజకవర్గంలోనే ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు తేడా ఏందంటే.. నూకపల్లిలో కేసీఆర్ నగర్‌కు పోయేటప్పుడు నాలుగైదు డబ్బా ఇండ్లు కనబడుతాయి. కాంగ్రెస్ పాలనకు ఆ డబ్బా ఇండ్లు నిదర్శనం. కేసీఆర్ పని తీరుకు ఆ డబుల్ బెడ్రూం ఇండ్లు నిదర్శనం. ఎవరికి ఓటేయాలి.. ఎందుకు ఓటేయాలి.. అని ఆలోచించే ముందు ఒక్కసారి ఆ కాలనీకి వెళ్లండి. కాంగ్రెస్ పరిపాలన ఎట్ల ఉండే.. బీఆర్ఎస్ పరిపాలన ఎట్ల ఉండే అని తెలుస్తది. జిల్లా ఎస్పీఆఫీసు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు.

ఇది వరకు ఇక్కడ పని చేసిన వ్యక్తులు, మంత్రిగా పని చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఒక మంత్రిగా ఉన్నప్పుడు కానీ పనులు.. ఎమ్మెల్యేగా సంజయ్ చేసి చూపించారు. కలెక్టర్‌ను, ఎస్పీని మీ ముందుకే తీసుకొచ్చాం. జగిత్యాల ప్రజలకు అందుబాటులో అధునాత సదుపాయాలతో కలెక్టరేట్, ఎస్పీ ఆఫీసు నిర్మించుకుని ప్రారంభించుకున్నాం. కరీంనగర్‌కు పోవాల్సిన అవసరం లేదు. ఆగమయ్యే పరిస్థితి లేదు. పరిపాలన మీ ముంగిట్లో మీ గడప వద్దకు వచ్చింది. జూనియర్, డిగ్రీ కాలేజీల కోసం ధర్నా చేసిన జగిత్యాలలో మెడికల్ కాలేజీ వస్తదని అనుకున్నారా? ఇవాళ మెడికల్ కాలేజీ తెచ్చుకున్నాం. కాంగ్రెస్ పార్టీకి చెందిన జీవన్ రెడ్డి ఏం చేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ పని ఖతమైందన్నారు కేటీఆర్.

డాక్టర్‌గా సంజయ్ ఎన్ని సేవలు చేశాడో మీకు బాగా తెలుసు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఉచిత కంటి ఆపరేషన్లు చేశారు. బ్రహ్మాండమైన సేవ చేశారు. మంచి పేరు ఉంది కాబట్టి కేసీఆర్ పిలిచి టికెట్ ఇచ్చారు. మంత్రులు చేయలేని పనులు సంజయ్ చేశారు. జగిత్యాల మాస్టర్ ప్లాన్ మంచిగా చేసుకుందామనే లోపు కొందరు రెచ్చగొట్టి ఆగమాగం చేశారు. అయినప్పటికీ రైతులకు నష్టం లేకుండా జగిత్యాల మాస్టర్ ప్లాన్ చేసుకోవాలి. 1956లోనే మున్సిపాలిటీగా ఉన్న జగిత్యాల స్థాయిని కాంగ్రెస్ ప్రభుత్వం దిగజార్చింది. కానీ బీఆర్ఎస్ పార్టీ జగిత్యాలను జిల్లా చేసి మళ్లీ దాని స్థాయిని పెంచారు. రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ చేస్తాం. పట్టణానికి పనికి వచ్చే విధంగా పట్టణ ప్రణాళికను బలోపేతం చేస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తప్పకుండా చేస్తాం అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం : మంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం, అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ గెలిస్తేనే అర్హులందరికీ అభివృద్ధి, సంక్షమ పథకాలు అందుతాయని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వానికే పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఇల్లులేని నిరుపేదలు సొంతింట్లో ఆత్మగౌరవంతో జీవించాలనే సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

ఖమ్మం వైఎస్ఆర్‌నగర్‌లో రూ.5.08 కోట్లతో నిర్మించిన 91 డబుల్ బెడ్ రూం ఇళ్లను, నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ వీపీ గౌతమ్‌తో కలిసి మంత్రి అజయ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ డబుల్ బెడ్ రూం ఇళ్ల లోపలికి వెళ్లి నాణ్యతను, డిజైన్‌ను, సౌకర్యాలను పరిశీలించారు.

అనంతరం ఏమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలోని నిరుపేదలందరూ ఆత్మగౌరవంతో బతికేందుకు వారికి గూడు కల్పించడమే సీఎం కేసీఆర్ ఉద్దేశమని స్పష్టం చేశారు. దీంతో పేదల సొంతింటి కల సాకారమవుతోందని అన్నారు. నయా పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం అందించిన ఈ ఇళ్లను లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో రూ.2.48 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 4, 30, 51, 52 డివిజన్లలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పార్కు ప్రారంభించారు. స్పోర్ట్స్ కిట్లు, టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పునుకొల్లు నీరజ, కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్‌కుమార్, బీ.సత్యప్రసాద్, ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో 21న యూకేలో బతుకమ్మ సంబురాలు.. పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, అక్టోబర్ 3:భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 21న యూకేలో జరగబోయే బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను మంగళవారం జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. గత అనేక సంవత్సరాలుగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న విషయం విధితమే.

అందులో భాగంగా ప్రతి ఏటా భారత్ జాగృతి యూకే విభాగం ఆ దేశంలో మెగా బతుకమ్మ పేరిట వేడుకలు నిర్వహిస్తున్నది.

ఈ నెల 21న నిర్వహించబోయే వేడుకలకు పెద్ద ఎత్తున తెలంగాణ వారితోపాటు, ప్రవాసీ భారతీయులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ..బతుకమ్మకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడంలో విదేశాల్లో ఉన్నటువంటి భారత్ జాగృతి కార్యకర్తలు విశేషంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పండగలకు వివిధ దేశాల్లో ప్రాచుర్యం కలగడం సంతోషంగా ఉందని తెలిపారు.

బతుకమ్మ వేడుకలకు హాజరయ్యే మహిళలకు ఉచితంగా చేనేత చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించిన భారత జాగృతి యూకే విభాగాన్ని కల్వకుంట్ల కవిత అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాగృతి యూకే అధ్యక్షుడు బల్మూరి సుమన్, టీ ఎస్ ఫుడ్స్ చైర్మన్ అండ్ భారత్ జాగృతి వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ సాగర, భారత్ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ ఇద్దరు నేతలు మాత్రమే మహిళల అభివృద్ధికి కృషి చేశారు : మంత్రి ఎర్రబెల్లి

రంగారెడ్డి,అక్టోబర్ 3: మహిళలకు స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్రాన్ని కల్పించిన నేతలు దివంగత ఎన్టీఆర్, ఆ తరువాతే సీఎం కేసీఆర్ మాత్రమేనని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ నేతృత్వంలో 22 కోట్ల రూపాయల విలువైన బీటీ రోడ్లు, అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా మాజీ సీఎం ఎన్టీఆర్, తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ మాత్రమే కృషి చేశారని, చరిత్రలో వీరికి ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు.

మొట్టమొదట డ్వాక్రా మహిళా గ్రూపులను ఏర్పాటు చేసి ఆర్థిక స్వాలంబన దిశగా ఎన్టీఆర్ కృషి చేశారని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక మహిళలకు పూర్తి ఆర్థిక స్వేచ్ఛను కల్పించారని తెలిపారు. మహిళలకు తెలంగాణలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

అనంతరం కేశంపేట మండలం, సంగెం గ్రామంలో ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నం గోపాల్ రెడ్డి కుమారుడు కీ.శే ఎన్నం ప్రసూన్ రెడ్డి 40వ జయంతి వేడుకలకు మంత్రి ఎర్రబెల్లి, స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై మంత్రి చేతులమీదుగా వేలాదిమంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గోపాల్ రెడ్డి కుమారుడు చనిపోయిన అతని యాదిలో పేద ప్రజలకు సేవ చేసుకుంటూ ఎంతో కాలంగా ప్రజాసేవలో తన కుమారున్ని చూసుకుంటున్న గోపాల్ రెడ్డి ఎంతో గొప్ప వారని అభినందించారు. ఎన్నో సేవలను ఉచితంగా అందిస్తున్న గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు చేరుకున్న కేంద్ర ఎన్నికల సంఘం

-వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో సమావేశం

హైదరాబాద్ అక్టోబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది. ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన బృందం మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్నది. మూడు రోజుల పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్ సారథ్యంలోని 17 మంది అధికారుల బృందం హోటల్ తాజ్‌కృష్ణాలో బస చేయనుంది.అక్కడే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తుంది. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో సమావేశమవుతుంది. కాగా, సీఈసీ బృందం రాకతో అతిత్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్టు స్పష్టమైంది. రాష్ట్రానికి విచ్చేసిన ఎన్నికల అధికారుల బృందంలో ఎలక్షన్ కమిషనర్ అనూప్‌చంద్ర పాండే, అరుణ్ గోయల్, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీశ్‌కుమార్ వ్యాస్, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు అజయ్ భాదూ, హిర్దేశ్‌కుమార్, ఆర్కే గుప్తా, మనోజ్‌కుమార్ సాహూ తదితరులు ఉన్నారు.సీఈసీ బృందంలోని అధికారులు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, సన్నద్ధతపై ఎన్నికల నిర్వహణ అధికారులు, సంస్థలతో సమీక్షిస్తారు. జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశమవుతారు. ప్రభుత్వపరంగా అందిస్తున్న సహకారంపై చర్చించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతోనూ ఈ బృందం ప్రత్యేకంగా సమావేశమవుతుంది. పర్యటన చివరలో పత్రికా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించనుంది.

గజ్వేల్ గౌరవాన్ని పెంచిన సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిద్దాం : మంత్రి హరీశ్ రావు

సిద్ధిపేట , అక్టోబర్ 3: గజ్వేల్‌లో కేసీఆర్ పోటీ చేయడం ఇక్కడి ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతం.గజ్వేల్ గౌరవాన్ని, ప్రతిష్టను కేసీఆర్ పెంచారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ గెలిచిచాక గజ్వేల్‌కు దవాఖాన వచ్చింది. మొన్నటి దాకా గజ్వేల్‌కు గూడ్స్ రైలు వచ్చిందని, ఈ రోజు నుంచి ప్యాసింజర్ రైలు ప్రారంభమైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వమే వెయ్యి కోట్లు వెచ్చించి సిద్ధిపేట జిల్లాకు రైలు తెచ్చుకున్నామని పేర్కొన్నారు.

గజ్వేల్‌లో ఎక్కువ మెజారిటీతో కేసీఆర్‌ను గెలిపిస్తే కామారెడ్డి నుంచి వద్దు గజ్వేల్ లోనే ఉండాలని కేసీఆర్ సారును ఒప్పించే పూచీ నాదని హామీనిచ్చారు. ఆయన ఎక్కడుంటే అక్కడ అనుకున్న దానికంటే అభివృద్ధి ఎక్కువ జరుగుతుందని, లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసిన ప్రతులు వివిధ వైశ్య సంఘ ప్రతినిధులు మంత్రి హరీశ్ రావుకు అందజేశారు. అలాగే రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని మంత్రి హరీశ్ రావుకు అందజేశారు.

హాలో నిరుద్యోగ యువత అక్టోబర్ 10న ఛలో ఖమ్మం

- నిరుద్యోగుల, యువత సమస్యలను పరిష్కారించాలని ఖమ్మంలో జరిగేభారీ ప్రదర్శన,ధర్నాకి యువత కదిలిరండి

- డివైయఫ్ఐ రాష్ట్రకమిటీసభ్యులు చింతలరమేష్ పిలుపు

ఖమ్మం, అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): నిరుద్యోగుల, యువతి,యువకుల సమస్యల పరిష్కారానికై డివైయఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ అధ్వర్యంలో అక్టోబర్ 10న ఖమ్మంలో నిరుద్యోగ యువతతో భారీ ప్రదర్శన,ధర్నా కార్యక్రమం నిర్వహిస్తునట్లు నిరుద్యోగ యువత కదిలిరావాలని డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక వైరాలోని బోడేపుడి భవన్ లో డివైయఫ్ఐ వైరా, కొణిజర్ల మండలాల భాద్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అక్టోబర్ 10వ తేదీన జరిగే ప్రదర్శన, ధర్నా కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందాయని, ఇంటికో ఉద్యోగం ఏటా రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ హామీ నెరవేర్చలేదని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో నిరుద్యోగ భృతినీ అమలు చేయడం లేదు, టియస్పియస్ ని రద్దు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు నిరుద్యోగుల, యువత పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా డివైయఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో అక్టోబర్ 10న ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత కలెక్టర్ కార్యాలయం వరకు నిరుద్యోగ యువతతో భారీ ప్రదర్శన, ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా యువతి యువకులు, నిరుద్యోగులు పెద్దఎత్తున అధిక సంఖ్యలో కదిలిరావాలని జయప్రదం చేయాలని ఆయన పిలు?నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైయఫ్ఐ మండలాల బాధ్యులు షేక్. నాగుల్ పాషా, చిత్తారు మురళి, నాగిరెడ్డి, మురళి,కిషోర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కార్యవర్గ సమావేశంలో నాయకులు

-లాయక్ పాషా ను సన్మానిస్తున్న కేరళ ఎంపి

-దేశానికి వెన్నుముక లాంటిది మీడియా

-పత్రికలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

-జాతీయ జర్నలిస్టుల సెమినార్‌లో కేరళ ఎంపి బెల్లీ బెహానాన్

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): దేశానికి పత్రికలు, మీడియా వెన్నెముక లాంటివనీ కేరళ రాష్ట్రంలోని చాలాక్కుడి ఎంపీ బెల్లీ బెహనాన్ అన్నారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, కే యు జే ఆధ్వర్యంలో జాతీయ జర్నలిస్టుల సెమినార్ మంగళవారం నిర్వహించారు. కొచ్చిన్ సమీపంలో గల ఆలువ హిల్ స్టేషన్ లో జర్నలిస్టుల జాతీయ సెమినార్ తో పాటు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ వెల్లి బెహనాన్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారది గా వ్యవహరిస్తున్న పత్రికలు, మీడియా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా, డిజిటల్ మీడియా శరవేగంగా దూసుకెళ్తున్నారు. సోషల్ మీడియా లో నియంత్రణ కరువైందనీ, సోషల్ మీడియాను ప్రజాస్వామ్య బద్ధంగా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పత్రికలు మీడియా పారదర్శకంగా వ్యవహరించిన రోజు దేశం లోని అన్నీ సమస్యలను పరిష్కరించేందుకు మీడియా దోహదపడుతుందన్నారు. అనంతరం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వర్ధిల్లి వెంకన్న, కార్యదర్శి అబ్దుల్లా, జాతీయ కార్యవర్గ సభ్యుడు అవారి భాస్కర్,జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్ లను ఎంపి శాలువాతో సన్మానించి మేమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో జాతీయ అధ్యక్షులు వినోద్ కోప్లీ, ప్రధాన కార్యదర్శి సభా నాయక్ లతో పాటు 18 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం

కం॥ జంతువులను ప్రేమించుటే!
జంతువులను ప్రాణులనెడి సచ్చింతనతో!!
జంతువులను రక్షించుటే!
జంతువుల దినోత్సవమును పలుకుట ప్రేమన్!

(అక్టోబర్ 4 ప్రపంచ జంతు దినోత్సవం..
October 4 World Animal Day,,,)

-రాధశ్రీ
సెల్:9494481210

అంతరిక్షం - అంతుచిక్కని మహాద్భుతం

(4 - 10 అక్టోబర్ "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు" సందర్భంగా)

ప్రపంచదేశాల్లో శాస్త్రసాంకేతిక డిజిటల్ యుగపు నవవిప్లవ ఫలాలు సగటు మానవుని జీవితంతో ఊహించలేనంతగా మార్పును తెచ్చాయి. విశ్వమానవాళి సంక్షేమానికి, సులభతర జీవన విధానానికి శాస్త్ర పరిశోధనలు ఊతం ఇస్తూనే ఉన్నాయి. అరచేతిలో స్మార్ట్ ఫోన్ వైకుంఠం వెలసి, విశ్వాన్ని కుగ్రామం చేసింది. ప్రయోగశాల నుండి ఖగోళం దాకా, వంటింటి నుంచి నక్షత్ర, గ్రహాల దాకా మానవుడు సృజించని తావు లేదు, అర్థ చేసుకోని అంశం లేదు. భూగ్రహాన్ని అర్థం చేసుకోవడానికి అంతరిక్ష పరిశోధనలు కావాలి. అనంత అంతరిక్షంలో లెక్కకు మించిన నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు, గ్రహశకలాలు లాంటి అతిభారీ ఆకారాలు ఉన్నాయి. అంతరిక్షంలోని పాలపుంతలోని సూర్యమండలంలో భానుడు కేంద్రంగా ధరణితో కూడిన నవ గ్రహాలు, చందమామ లాంటి సహజ ఉపగ్రహాలు ఉన్నాయి. అనేక గ్రహాల్లో భూగ్రహం మాత్రమే జీవ మనుగడకు అనుకూలంగా ఉందని మన నమ్మకం. అంతరిక్షంలో విహరించి గ్రహాలను, ఉపగ్రహాలను శోధించేందుకు, గ్రహ ఉపగ్రహాలలో దాగిన మూలకాలు/రసాయన పదార్థాల విశ్లేషణ, అంతరిక్ష గ్రహ రహస్యాల గుట్టు విప్పేందుకు ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు ముమ్మరంగా జరుతూనే ఉన్నాయి.

చంద్రయాన్-3, ఆదిత్య శ్రీ1 మిషన్లు ఇస్రో ప్రతిభకు నిదర్శనం:

ఇటీవల భారత ప్రతిష్టాత్మక ఇస్రో సంస్థ ప్రయోగించిన "చంద్రయాన్-3" విక్రమ్ లాండర్ విజయవంతంగా చందమామ ఉపరితలంపై వాలడం, ప్రజ్ఞా రోవర్లు ఉపరితలం మీద పరిశోధిస్తూ కదలడం లాంటి అసాధారణ ఫలితాలు దేశ ప్రజలను విస్మయ పరిచింది. అదే విధంగా ఇస్రో ప్రయాగించిన "ఆదిత్య శ్రీ1 మిషన్" విజయవంతంగా దూసుకుపోతూ 9.2 లక్షల కిమీ దాటి గురుత్వాకర్షణ పరిధి వదిలి భానుడి గుట్టు విప్పేందుకు ముందుకు సాగుతోంది. అంతరిక్ష అంతు చూడడం, మానవాళి జీవనశైలిలో సకారాత్మక మార్పులు తేవడానికి ప్రపంచ దేశాలు అంతరిక్ష ప్రయోగాలకు అతి ప్రాధాన్యతలను ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రతి ఏటా అక్టోబర్ 04 నుండి 10 వరకు విశ్వవ్యాప్తంగా "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల"ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. 06 డిసెంబర్ 1999న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను సభ్యదేశాలు నిర్వహిస్తున్నాయి.

అంతరిక్ష అద్భుతం - ఓసిరిస్-రెక్స్ మిషన్:

2016లో నాసా ప్రయోగించిన "ఓసిరిస్-రెక్స్" స్పేస్‌క్రాఫ్ట్ బెన్నెటా అనే భారీ గ్రహశకలం చేరి, ఏడేళ్లుగా తర్వాత అక్కడ లభించిన గుళకరాళ్లు, ధూళి కణాల సాంపుల్స్ తీసుకొని వచ్చి ఇటీవలే ఎంపిక చేసిన ప్రాంత నేలను చేరడం ఓ అద్భుత ప్రయోగంగా నిలుస్తున్నది.

అదే కాకుండా గతంలో భూగ్రహాన్ని ఢీ కొట్టే అవకాశం ఉన్న గ్రహశకలాలను ధ్వంసం లేదా దారి మళ్లించడానికి కూడా అమెరికన్ నాసా సంస్థ చేసిన డార్ట్ (డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్) ప్రయోగాలు సఫలం కావడం ప్రపంచ మానవాళికా శుభవార్తగా వ్యాపించింది. 24 నవంబర్ 2021న ప్రయోగించిన డార్ట్ స్పేస్‌క్రాఫ్ట్ 11 మిలియన్ కిమీ దూరంలో 526అడుగుల వ్యాస పరిమాణం ఉన్న 'డైమార్ఫోస్' గ్రహశకలాన్ని 26 సెప్టెంబర్ 2022న ఢీ కొట్టడంతో గ్రహశకలం ముక్కలు కావడం, దారి మళ్లడం జరిగింది. ఇలాంటి అద్భుత అంతరిక్ష ప్రయోగాలతో విశ్వ మానవాళి మనుగడ (శాస్త్రసాంకేతిక ప్రగతితో) సుగమం అవుతున్నది. డార్ట్ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్తులో భూమిని ఢీ కొట్టే అవకాశం కలిగిన గ్రహశకలాల దారిని మళ్లించడానికి మార్గం సుగమం అయ్యింది.

అంతరిక్ష పరిశోధనల్లో మహిళలు:

ఈ ఏడాది 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు - 2023' నినాదంగా "అంతరిక్షం మరియు ఔత్సాహికత (స్పేస్ అండ్ ఎంటర్‌ప్రినర్‌షిప్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. విశ్వ అంతరిక్ష పరిశ్రమలో దాదాపు 22 శాతం వరకు మహిళా శక్తి వినియోగించబడుతున్నది. అంతరిక్షంలో మహిళలు దూసుకుపోవడానికి ఐరాస 'స్పేస్4వూమెన్' అనే నినాదంతో అంతరిక్ష వైజ్ఞానికశాస్త్రం, టెక్నాలజీ, ఇన్నొవేషన్, ఎక్స్‌ప్లొరేషన్ రంగాల్లో పలు ప్రణాళికలు వేస్తున్నారు. 1963లో వాలెంటీనా తెరిస్కోవా అంతరిక్షయానం చేసిన తొలి మహిళగా చరిత్రకు ఎక్కారు. నాటి నుండి నేటి వరకు 65 మంది మహిళలు అంతరిక్ష నౌకలో ప్రయాణించి పరిశోధనలు చేశారు. భారత సంతతికి చెందిన కల్పనా చావ్లా, సునితా విలియమ్స్, రాకేష్ శర్మ, శిరీష బండ్లలు వ్యోమగాములుగా అంతరిక్షయానం చేశారు.

అంతరిక్ష పరిశోధనలు:

ప్రపంచ అంతరిక్ష చరిత్రలో 04 అక్టోబర్ 1957న ప్రథమ మానవ నిర్మిత భూ ఉపగ్రహం (ఎర్త్ శాటలైట్), స్పుత్నిక్-1ను అంతరిక్షంలోకి ప్రయోగించగా, 10 అక్టోబర్ 1967న బాహ్య అంతరిక్ష ఒప్పందం(అవుటర్ స్పేస్ ట్రీటీ)లో సంతకాలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వారోత్సవాలలో ఐరాస సభ్యదేశాలకు చెందిన విద్యాలయాలు, ప్రభుత్వ వేదికలు, అంతరిక్ష సంస్థలు, ప్రదర్శనశాలలు, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, సామాన్యులకు అంతరిక్ష పరిశోధనలు మరియు రహస్యాలను వివరించే ప్రయత్నాలు చేస్తున్నారు. సామాన్య ప్రజానీకంలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంచడం, అంతరిక్షశాస్త్రం పట్ల ఆసక్తిని కలిగించడం, అంతరిక్ష పరిశోధనలతో మానవాళి సుస్థిరాభివృద్ధి, అంతరిక్ష శాస్త్రజ్ఞుల సేవలు గుర్తించడం, యువతను వైజ్ఞానిక, సాంకేతిక, ఇంజనీరింగ్ మరియు గణితశాస్త్రాల వైపు దృష్టి మరల్చడం మరియు అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచదేశాలను సమన్వయ పరచడం లాంటి అంశాలను చేపడతారు. గత ఆరు దశాబ్దాలుగా పలు అంతరిక్ష సంస్థలు కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగిస్తూ, పరిశోధిస్తూ, సాంకేతిక ఫలాలను సకల మానవాళి సౌభాగ్య సన్నిధికి చేర్చడంలో అనేక మైలు రాళ్ళు దాటుతూ వస్తున్నది. మన అంతరిక్ష పరిశోధనల పుణ్యాన వాతావరణ హెచ్చరికలు, టివిలో ప్రత్యక్ష ప్రసారాలు, స్మార్ట్ ఫోన్ విప్లవాలు, జిపియస్ టెక్నాలజీ లాంటి అద్భుతాలు సుసాధ్యం అయ్యాయి. నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ మొ?దటిసారి (20 జూలై 1969న) ఇంద్రమండలంపై అడుగిడి అర్ధశతాబ్దం దాటింది. సూక్ష్మ, చిన్న మరియు 10 సెంటీమీటర్ల ఘనాకారం ఉపగ్రహాలను చవకగా ప్రయోగించే స్థాయికి చేరాం. రిమోట్ సెన్సింగ్, గురుత్వాకర్షణ, పర్యావరణ పరిజ్ఞానం, అంతరిక్ష శాస్త్రం, గ్రహవ్యవస్థ, ఆస్ట్రానమీ, మెటీరియల్ సైన్స్, జీవశాస్త్రం, రసాయనశాస్త్రం, భౌతికశాస్త్ర రంగాల్లో విప్లవాత్మక అంతరిక్ష పరిశోధనలు జరుగుతున్నాయి. ఐఓటి మరియు ఎంబెడెడ్ వెబ్ టెక్నాలజీ, కెమెరా సెన్సార్స్, జిపియస్, కమ్యూనికేషన్ మరియు ఇంటర్నెట్ లాంటి ఆధునిక విప్లవానికి అంతరిక్ష పరిశోధనలే పునాదులు వేశాయి.

అంతరిక్షంలో భారతం:

ఇండియా అంతరిక్ష చరిత్రలో 1969లో తొలి అడుగుగా స్వయంప్రతిపత్తి గల "భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో"ను నెలకొల్పడం జరిగింది. ప్రతిష్టాత్మక ఇస్రో నేతృత్వంలో ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లింగ్ మరియు ప్రయోగించడం జరుగుతోంది. అంతరిక్ష ఉపగ్రహ ప్రయోగ వాహనాలను తయారుచేయడం, శ్రీహరికోట ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుండి అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం తేలికైంది. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరులో, అంతరిక్ష ఉనువర్తన కేంద్రం అహమ్మదాబాద్, విక్రం సారాబాయ్ అంతరిక్ష కేంద్రం తిరువనంతపురం, సతీష్ ధవన్ అంతరిక్షకేంద్రం శ్రీరరికోట, మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ హసన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు ఇస్రో సొంతం కావడం మనందరికీ గర్వకారణం. 1975లో రష్యా నుండి ఇస్రో ప్రయోగించిన మె?దటి భారత ఉపగ్రహం ఆర్యభట్టా, 1980 భారత్ స్వతంత్రంగా ప్రయోగించిన రోహిణి, ఇన్సాట్, జీసాట్, పియస్‌యల్‌వి, జియస్‌యల్‌వి వరకు అనేక మైలు రాళ్ళు విజయవంతంగా దాటుతూ వస్తోంది.

అనంత అంతరిక్షంలో దాగి ఉన్న విశ్వాంతరాల రహస్యాలను బయటకు తీసి, ప్రపంచ మానవాళి సుఖ జీవనయానాలకు, సౌభాగ్యాలకు పూల బాటలు వేయాలనే అంతరిక్ష సంస్థల ఆశలు సఫలం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

డిప్యూటీ చీఫ్ ఆఫ్ నావలస్ స్టాఫ్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించిన ఎవిఎస్ఎం, విఎస్ఎం వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:నావల్ స్టాఫ్ డిప్యూటీ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి, ఎవిఎస్ఎం, విఎస్ఎం 01 అక్టోబర్ 2023న బాధ్యతలు స్వీకరించారు.

వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తిని 01 జులై 1988లో భారతీయ నావికాదళంలో నావిగేషన్ (నౌకాయాన), దిశా నిపుణునిగా నియమించారు.

దాదాపు 35 సంవత్సరాల కెరీర్‌లో, ఆయన నౌకలలోనూ, తీరంలోనూ వివిధ రకాల కమాండ్, స్టాఫ్ బాధ్యతలను నిర్వహించారు. క్షిపణి ఓడ అయిన ఐఎన్ఎస్ నిశాంక్, క్షిపణులు కలిగిన చిన్న యుద్ధ నౌక ఐఎన్ఎస్ కోరా, గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక ఐఎన్ఎస్ కోల్‌కతాలకు అధిపతిగా ఈ ఫ్లాగ్ అధికారి ఉన్నారు. తన సిబ్బందిపాలనా బాధ్యతల కాలంలో ఆయన డైరెక్టొరేట్ ఆఫ్ స్టాఫ్ రిక్వైర్‌మెంట్స్, డైరెక్టొరేట్ ఆఫ్ పర్సనల్‌గా, మాస్కోలోని భారతీయ రాయబారి కార్యాలయానికి నావికాదళ సహాధికారిగా పని చేశారు.

రేర్ అడ్మిరల్ ర్యాంక్‌కు 2019లో పదోన్నతిని పొందినప్పుడు, ఆయనను ఎఝిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీ ప్రధాన బోధకుడిగా, డిప్యూటీ కమాండెంట్‌గాను, అనంతరం తూర్పు నౌకాదళ నాయకత్వం వహించే ఫ్లాగ్ అధికారిగా నియమితులయ్యారు. 2021లో వైస్ అడ్మిరల్‌గా పదోన్నతిని పొందిన తర్వాత, ఆయన రక్షణ మంత్రిత్వ శాఖలోని నావికాదళ కేంద్రకార్యాలయంలో నావల్ స్టాఫ్‌కు డిప్యూటీ అధిపతిగా నియమితులయ్యే ముందు ప్రాజెక్ట్ సీబోర్డ్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు.

2020లో విశిష్ట సేవా పతకాన్ని, 2022న అతి విశిష్ట సేవా పతకాన్ని భారత రాష్ట్రపతి ఫ్లాగ్ అధికారికి ప్రదానం చేశారు.

దాదాపు 38 ఏళ్ళపాటు విశిష్ట సేవలను అందించి 30 సెప్టెంబర్ 2023న పదవీ విరమణ చేసిన వైస్ అడ్మిరల్ సంజయ్ మహేంద్రు తర్వాత ఆయన పదవీ బాధ్యతలను చేపట్టారు. వైస్ అడ్మిరల్ సంజయ్ మహేంద్రు డిసిఎన్ఎస్‌గా ఉన్న కాలంలో, భారత నావికాదళం అత్యధిక సముద్ర తీర చొరవను, కార్యాచరణ వేగాన్ని పెంచిన అనేక కీలక విజయాలను సాధించింది. అలాగే, స్నేహపూర్వక విదేశాలతో అనేక విజయవంతమైన వ్యూహాత్మక సహకార కార్యక్రమాలను కూడా సాధించింది.

వేడుకగా మిలిటరీ నర్సింగ్ సర్వీస్ 98వ రైజింగ్ డే

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:మిలిటరీ నర్సింగ్ సర్వీస్ (ఎంఎన్ఎస్) తన 98వ రైజింగ్ డేని అక్టోబర్ 1, 2023న జరుపుకుంది. సాయుధ దళాలలో అత్యంత పురాతనమైన, అత్యంత విశిష్టమైన మహిళా సేవల్లో ఒకటిగా ఈ సర్వీస్ భావించబడుతుంది. సాయుధ దళాలకు చెందిన వివిధ ఆసుపత్రులలో 5,000 కంటే ఎక్కువ మంది అధికారులను కలిగి ఉంది. 98వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, అడిషనల్ డీజీఎంఎన్ఎస్ మేజర్ జనరల్ ఎ డెలోస్ ఫ్లోరా నేతృత్వంలో పనిచేసిన, పదవీ విరమణ పొందిన అధికారులు 30 సెప్టెంబర్ 2023న నేషనల్ వార్ మెమోరియల్ వద్ద నివాళులర్పించారు. ఢిల్లీ గారిసన్‌కు చెందిన ఎంఎన్ఎస్ అధికారుల కేక్ కటింగ్ వేడుక ఏహెచ్(ఆర్‌డఆర్)లో జరిగింది. న్యూఢిల్లీలోని ఏహెచ్(ఆర్‌డ ఆర్)లోని ఎంఎన్ఎస్ ఆఫీసర్స్ మెస్‌లో.. ఢిల్లీ గారిసన్‌లో పోస్ట్ చేయబడిన మొత్తం ఎంఎన్ఎస్ సోదర వర్గం అడిషనల్ డీజీఎంఎన్ఎస్ ద్వారా ఒక సోషల్ గెట్-టుగెదర్ నిర్వహించబడింది. త్రివిధ దళాలకు చెందిన సీనియర్ ప్రముఖులు మరియు అనుభవజ్ఞులైన ఎంఎఎన్ఎస్ అధికారులతో సహా 300 మందికి పైగా అతిథులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు.

ఎంఎన్ఎస్ యొక్క మూలం స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్, భారతీయ సైనికులు బ్రిటిష్ సైన్యంలో పనిచేసిన వలస రాజ్యాల కాలం నాటిది. బ్రిటిష్ భారత ప్రభుత్వం 1888లో ఇండియన్ ఆర్మీ నర్సింగ్ సర్వీసెస్ (ఐఏఎన్ఎస్)ని స్థాపించింది. ఇది భారతదేశంలో మిలిటరీ నర్సింగ్ యొక్క అధికారిక ప్రారంభం. ప్రపంచ యుద్ధం ? శ్రీ మరియు శ్రీశ్రీ సమయంలో గాయపడిన సైనికులకు వైద్య సంరక్షణ అందించడంలో ఐఏఎన్ఎస్ అధికారులు కీలక పాత్ర పోషించారు. 1 అక్టోబరు 1926న, భారత సైన్యంలో శాశ్వత నర్సింగ్ సర్వీస్‌ను పెంచారు. ఇండియన్ మిలిటరీ నర్సింగ్ సర్వీస్‌గా నియమించబడ్డారు. స్వాతంత్ర్యం తర్వాత ఎంఎన్ఎస్ ఏఏఫ్ఎంఎస్లో భాగంగా స్థాపించబడింది. ఇది యుద్ధం మరియు శాంతి రెండింటిలోనూ అంకితభావం మరియు ఆదర్శప్రాయమైన సేవ యొక్క గొప్ప చరిత్రకు ప్రసిద్ధి చెందిన ఒక ప్రసిద్ధ సేవగా అభివృద్ధి చెందింది. ఎంఎన్ఎస్ అనేది దృఢ సంకల్పం, మనస్సు యొక్క బలం మరియు ధైర్యంతో ప్రపంచంలోని అత్యుత్తమ నర్సింగ్ సేవల్లో ఒకటి.

రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో పేర్కొన్న మొత్తం 22 భారతీయ భాషల్లో పోటీ పరీక్షలు నిర్వహించాలని ఎస్ ఎస్ సి భావిస్తోంది: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో పేర్కొన్న మొత్తం 22 భారతీయ భాషల్లో పోటీ పరీక్షలు నిర్వహించాలని స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ ఎస్ సి) లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) పిఎంఒ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, స్పేస్ అండ్ అటామిక్ ఎనర్జీ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఔత్సాహిక అభ్యర్థులందరికీ భాషా తటస్థ, సమానమైన క్రీడా మైదానాన్ని అందించడమే దీని ఉద్దేశమని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీలో జరిగిన 'భారతీయ భాషా ఉత్సవ్ అండ్ టెక్నాలజీ అండ్ భారతీయ భాషా సమ్మిట్' ముగింపు సభలో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ఈ ఏడాది నుంచి ఎస్ఎస్ సి పరీక్షలను 13 భాషల్లో, అంటే ఇప్పటికే ఉన్న హిందీ, ఇంగ్లిష్ తో పాటు 11 ప్రాంతీయ భాషల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014కు ముందు అభ్యర్థులకు పరీక్షా మాధ్యమంగా హిందీ లేదా ఇంగ్లిష్ ఎంచుకోవడం తప్ప మరో మార్గం లేదని అన్నారు. 2014కు ముందు ఇంగ్లిష్ ను హిందీలోకి అనువదించడం కూడా చాలా పేలవంగా ఉండేదని, దీనివల్ల విద్యార్థులు నష్టపోయే వారని ఆయన అన్నారు.

జె ఇ ఇ, నీట్, యూజీసీ పరీక్షలను కూడా 12 భారతీయ భాషల్లో నిర్వహిస్తున్నామని, ఈ చారిత్రాత్మక నిర్ణయం స్థానిక యువత భాగస్వామ్యానికి ఊతమిస్తుందని, వారి ఎంపిక అవకాశాలను మెరుగుపరుస్తుందని, ప్రాంతీయ భాషలను ప్రోత్సహిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

అధికార భాష అయిన హిందీతో పాటు భారతీయ ప్రాంతీయ భాషలను ప్రోత్సహించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో గత తొమ్మిదేళ్లలో గణనీయమైన పురోగతి సాధించామని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, భాష ఔన్నత్యానికి , అభివృద్ధికి ప్రతి ఒక్కరూ గర్వపడాలన్నారు. ఐరోపా దేశాలతో సహా అభివృద్ధి చెందిన దేశాలన్నీ తమ భాషలను మాట్లాడటం, రాయడం, ప్రోత్సహించడంలో గర్వపడతాయని, భారత్ కూడా అదే చేయాలని ఆయన ఉదాహరణలు ఇచ్చారు.

హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, గుజరాతీ, బెంగాలీ వంటి ప్రాంతీయ భాషలలో వైద్య ,ఇంజనీరింగ్ విద్యను అందించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని మంత్రి తెలిపారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రాథమిక, సాంకేతిక, వైద్య విద్యలో విద్యార్థుల మాతృభాషకు ప్రాధాన్యమివ్వడం ద్వారా నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) లో చాలా చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్ఇపిని భారత్ లో అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించిన ఆయన, ఇది భారత విద్యా వ్యవస్థను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మారుస్తుందని అన్నారు.

రాబోయే 25 సంవత్సరాల అమృత్ కాల్ లో భారతీయ భాషల ప్రయాణం 2047 లో భారతీయ భాషల అసలైన వేడుకలకు నాంది పలుకుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రధాని దార్శనికతకు అనుగుణంగా అమృత్ కాల్ లో దేశాన్ని నడిపించే విధంగా యువతను తీర్చిదిద్దేందుకు ఎన్ ఇ పి 2020ని ప్రారంభించినట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు వారిని సన్నద్ధం చేయడమే ఎన్ ఇ పి లక్ష్యమన్నారు.

ఎన్ ఇ పి 2020 ప్రాంతీయ భాషల వాడకాన్ని ప్రోత్సహిస్తుందని, అన్ని రాష్ట్రాలు అన్ని ప్రాంతీయ భాషల్లో ఇ-కంటెంట్ అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. పీఎం ఇ -విద్య కింద అప్ లోడ్ చేసిన ఇ-కంటెంట్ లు/ ప్రోగ్రామ్ ఎన్ సి ఇ ఆర్ టి సిలబస్ ఆధారంగా ఉంటాయని, ఇది కాకుండా, అనేక రాష్ట్రాలు తమ విద్యా బోర్డులు / ఎన్ సి ఇ ఆర్ టి ల పాఠ్యప్రణాళికకు అనుగుణంగా పిఎం ఇ- విద్య కోసం తమ ఇ కంటెంట్లను కూడా అందించాయి. అప్ లోడ్ చేశాయి.

'డిజిటల్‌స్ట్రక్చర్ ఫర్ నాలెడ్జ్ షేరింగ్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్' (దీక్ష) అనేది వన్ నేషన్, వన్ డిజిటల్ ప్లాట్ ఫాం అని, ఇది 1-12 తరగతుల విద్యార్థులకు క్యూఆర్ కోడెడ్ పాఠ్యపుస్తకాలు, 33 భారతీయ భాషల్లో వివిధ ప్రత్యేక ఇ-కంటెంట్ల ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి మద్దతు ఇస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. నిష్ఠా కింద 18 ఆన్ లైన్ కోర్సులను దీక్షా ప్లాట్ ఫాం ద్వారా 11 భాషల్లో ఉపాధ్యాయులకు అందిస్తున్నారు.

ఎన్ ఇ పి 2020కి కొనసాగింపుగా పాఠశాల విద్య కోసం ఎన్ సిఎఫ్, , ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కోసం ఎన్ సిఎఫ్ , టీచర్ ఎడ్యుకేషన్ కోసం ఎన్ సి ఎఫ్ , వయోజన విద్య కోసం ఎన్ సిఎఫ్ అనే నాలుగు జాతీయ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ ల అభివృద్ధిని ప్రారంభించినట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఫౌండేషనల్ స్టేజ్ కోసం ఎన్ సిఎఫ్ ను గత సంవత్సరం 20 అక్టోబర్ 2022 న విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించింది, పాఠశాల విద్య కోసం ఎన్ సిఎఫ్ 2023 ఆగస్టు 23 న విడుదలైంది.

భారతీయ భాషల్లో ఇంజినీరింగ్ కోర్సు మెటీరియల్ ను అందించడానికి, ఎఐసిటిఇ మొదటి , రెండవ సంవత్సరం పాఠ్యాంశాల కోసం హిందీ, మరాఠీ, బెంగాలీ, తమిళం, తెలుగు, గుజరాతీ, కన్నడ, పంజాబీ, ఒడియా, అస్సామీ, ఉర్దూ , మలయాళం వంటి 12 షెడ్యూల్డ్ భారతీయ భాషలలో టెక్నికల్ బుక్ రైటింగ్ , ట్రాన్స్ లేషన్ ను ప్రవేశపెట్టిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

బెంగాలీ, హిందీ, గుజరాతీ, కన్నడ, మరాఠీ, తమిళం, తెలుగు వంటి ఏడు ప్రాంతీయ భాషల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విభాగాల్లో ఇంజినీరింగ్ విద్యను అందించడానికి పది రాష్ట్రాల్లోని 29 సంస్థలను గుర్తించినట్లు తెలిపారు.

'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' తీర్మానం కింద మాతృభాష, భారతీయ భాషల పరిచయం, ప్రోత్సాహం కోసం భాషా సంఘం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. 2023 జూలై 29న ప్రధాని మోదీ చేతుల మీదుగా అఖిల భారతీయ శిక్షా సమ్మేళనాన్ని ప్రారంభించడం భారత్ మండపంలో జరిగిన తొలి కార్యక్రమం. ఈ రోజు, సుమారు 40 మిలియన్ల మంది భారతీయులు ఉన్నత విద్యలో ఉన్నారని, ఇది యుఎస్ ,ఇయు సంయుక్త సంఖ్య కంటే ఎక్కువ అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు, ప్రతిష్టాత్మక ఎన్ఇపి ఆ సంఖ్యను రెట్టింపు చేయడానికి ప్రయత్నిస్తుంది.

ఎన్ ఇ పి -2020 స్టార్టప్ ఎకోసిస్టమ్ కు అనుబంధంగా ఉందని, భారతదేశంలో విద్యార్థులు, యువతకు కొత్త కెరీర్, ఎంటర్ప్రెన్యూర్షిప్ అవకాశాలను తెరుస్తామని చెప్పారు.

పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాల్లో ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇటీవలి వర్షాకాల సమావేశాల్లో పార్లమెంటు ఆమోదించిన అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) బిల్లును ఐదేళ్లలో రూ.50,000 కోట్ల బడ్జెట్ తో తీసుకువచ్చారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు , ఆర్ అండ్ డి ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణల సంస్కృతిని ఎన్ఆర్ఎఫ్ ప్రోత్సహిస్తుంది. భారతదేశంలో క్లీన్ ఎనర్జీ పరిశోధన , మిషన్ ఇన్నోవేషన్ కు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఇందులో 70 శాతం నిధులు ప్రభుత్వేతర వనరుల నుంచి వస్తాయని తెలిపారు.

పెరుగుతున్న డ్రోన్ల వినియోగం, బిగ్ డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఇతర వినూత్న టెక్నాలజీలతో సహా భారతదేశం కొత్త టెక్నాలజీలను ఉపయోగించుకుంటోందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రపంచంలోని 130 ఆర్థిక వ్యవస్థల్లో 2015లో 81వ స్థానంలో ఉన్న గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ) ర్యాంకింగ్ లో భారత్ 2021 నాటికి 46వ స్థానానికి ఎగబాకింది.

జిఐఐ పరంగా 34 దిగువ మధ్య, ఆదాయ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 2వ స్థానంలో, 10 మధ్య, దక్షిణాసియా ఆర్థిక వ్యవస్థల్లో మొదటి స్థానంలో ఉంది. అపారమైన నాలెడ్జ్ క్యాపిటల్, శక్తివంతమైన స్టార్టప్ ఎకోసిస్టమ్, ప్రభుత్వ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలు చేసిన కొన్ని అద్భుతమైన పనుల కారణంగా జీఐఐ ర్యాంకింగ్ లో స్థిరమైన మెరుగుదల ఉందని ఆయన అన్నారు.

స్వచ్ఛత అభియాన్ ప్రారంభించిన భారత వైమానిక దళం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:భారత వైమానిక దళం (ఐఏఎఫ్) స్వచ్ఛత ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది, ఐఏఎఫ్‌లోని వైమానిక సిబ్బంది, ప్రజలు 'ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా' కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఎయిర్ స్టాఫ్ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ వి.ఆర్.చౌదరి, న్యూఢిల్లీలో ఉన్న ప్రధాన కార్యాలయంలోని సీనియర్ అధికారులు కలిసి మోతీలాల్ నెహ్రూ మార్గ్, ఎండీఏంసీ పార్కింగ్ ప్రాంతంతో పాటు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. దేశంలోని వైమానిక స్థావరాల చుట్టుపక్కల ఉన్న 750 ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్

పేదల సొంతింటి కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్.. మంత్రి పట్నం

రంగారెడ్డి, అక్టోబర్ 3: పేదల సొంతింటి కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్ అని రాష్ట్ర సమాచార ప్రసార శాఖ, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను సోమవారం లబ్ధిదారులకు మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అందజేశారు. రూ.130 కోట్ల పైచిలుకు మొత్తంతో నిర్మించిన 1512 డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు గాను 1275 ఇండ్లు కార్వాన్ ప్రాంతానికి చెందిన వారికి, 86 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు యాకుద్ పుర, ప్రాంతానికి చెందిన వారికి కేటాయించారు. 151 ఇండ్లు చేవెళ్ల నియోజకవర్గంలోని పేదలకు కేటాయించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి కారణంగా ఇంత అద్భుతమైన నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, అంచ లంచలుగా రాబోయే రోజుల్లో మరిన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేయనున్న ట్లు తెలిపారు. నిరుపేదలు కూడా ఉన్నత స్థాయిలో జీవించాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల మేరకు ఇంత గొప్ప నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో లక్కీ డ్రా ద్వారా గృహాలను పొందిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు, ఆనందాల మధ్య జీవితాలు కొనసా గిం చాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, ప్రవీణ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ శంకరపల్లి చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్, ఎంపిటిసి లు సురేందర్ రెడ్డి, సరిత రాజు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముంబాయి జుహు సముద్ర తీరంలో కె.వి.ఐ.సి ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:మహాత్మా గాంధీ, ప్రసంగాలనుంచి ప్రస్తావిస్తూ మంత్రి, "రాజకీయ స్వేచ్ఛ కంటే పరిశుభ్రత ఎంతో ప్రాధాన్యత కలిగినదని"

మహాత్ముడు ప్రవచించారన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పరిశుభ్రతా ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, స్వచ్ఛ భారత్ అభియాన్ను 2014లో ప్రారంభిస్తూ చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ ,

మురికి, బహిరంగ మలమూత్ర విసర్జనపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత అలవాట్లను మార్చుకుని, పరిశుభ్రతను జీవన విధానంగా మార్చుకోవాలన్నారు.

కేంద్ర ఎం.ఎస్.ఎం.ఇ శాఖ మంత్రి శ్రీ నారాయణ్ రాణే, ముంబాయిలోని జుహూ బీచ్లో ఖాదీ , గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కె.వి.ఐ.సి) ఏర్పాటు చేసిన,

పరిశుభ్రతా కార్యక్రమం, శ్రమదాన్లో పాల్గొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపుమేరకు ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా , ఈ పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్న వారినుద్దేశించి మాట్లాడుతూ శ్రీ రాణే,

ది పరిశుభ్రతా ప్రాధాన్యతను తెలియజెప్పిన మహాత్మాగాంధీ ప్రబోధానికి అనుగుణంగా చేపట్టిన కార్యక్రమమని చెప్పారు.

ఈ కార్యక్రమం పరిశుభ్రమైన, ఆరోగ్యకరంగా పరిసరాలు ఉండేలా చూసేందుకు పౌర బాధ్యతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.

ఈ రోజు ఏర్పాటు చేసిన శ్రమదాన కార్యక్రమ ఉద్దేశం, దేశ ప్రజలను మరోసారి పరిశుభ్రతా కార్యక్రమంలో భాగస్వాములను చేయడమని చెప్పారు.

ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) పరిశుభ్రతా కార్యక్రమంలో క్రియాశీలంగా పనిచేస్తున్నది. ఇది శ్రమదాన ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమాలను ,పోటీలను, పాఠశాలలు, కళాశాలలు, స్థానిక కమ్యూనిటీలలో నిర్వహిస్తున్నది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ పిలుపుమేరకు, కె.వి.ఐ.సి సానుకూలంగా ఈ పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు శ్రీ నారాయణ్ రాణే తెలిపారు.

ఇది కేవలం ప్రధానమంత్రి బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యతగా పరిశుభ్రతను పాటించాలని ఆయన అన్నారు.

పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత గా కాకుండా, సమాజం, ఆరోగ్యకరమైన, సుసంపన్నమైన జీవనానికి కట్టుబడి పరిశుభ్రతను పాటించాలన్నారు.

పరిశుభ్రమైన భారతావనికి ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సినీ నటుడు సురేష్ ఒబెరాయ్, స్థానిక ఎం.ఎల్.ఎ శ్రీ అమిత్ సతమ్, కెవిఐసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వినీత్ కుమార్,

కెవిఐసి ఫైనాన్షియల్ అడ్వయిజర్ శ్రీ పంకజ్ బోధ్కె, కె.వి.ఐ.సి అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ పలు కార్యక్రమాల ద్వారా కార్బన ఉద్గార రహిత ఖాదీ, గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహిస్తోంది.

స్వచ్ఛతా హి సేవా సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించిన గనుల మంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:గ నుల మంత్రిత్వశాఖ కార్యదర్శి, ఎన్ఐటి 4 గవర్నమెంట్ కాలనీ, ఫరీదాబాద్ వద్ద పరిశుభ్రతా కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్నారు.

గనుల శాఖకు చెందిన సంయుక్త కార్యదర్శుల స్థాయి అధికారులు, ఏక్ తారీక్, - ఏక్ ఘంటా, - ఏక్ సాథ్ కార్యక్రమాన్ని దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించారు.

గనుల మంత్రిత్వశాఖ, దాని కింద పనిచేసే వివిధ కార్యాలయాల ద్వారా 40 స్వచ్ఛతా హి సేవా మెగా కార్యక్రమాలను దేశవ్యాప్తంగా చేపట్టింది. వీటిని దేశవ్యాప్తంగా గల వివిధ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతాలలో నిర్వహించారు.

వీటిలో బాలసిఇనోర్ ఫాసిల్ పార్క్, గుజరాత్, ఉదయగిరి, భువనేశ్వర్ సమీపంలోని ఖండగిరి హిల్స్, పాట్నా సమీపంలోని నాగార్జున గుహలు తదితరాలు ఉన్నాయి.

గుజరాత్లోని బాలసినోర్ వద్దగల రాహియోలి డైనోసోర్ ఫాసిల్ పార్క్ , డైనోసార్ అవశేషాలకు సంబంధించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ప్రదేశంగా గుర్తింపు పొందింది. దీనిని జియో హెరిటేజ్ పార్కా పరిరక్షిస్తూ వస్తున్నారు.

డైనోసార్ అవశేషాలు ఇందులోని 18.2 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి.

భువనేశ్వర్ సమీపంలోని ఖండగిరి ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం. ఇది ఒడిషాలో రోజూ, పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శించే జియో -హెరిటేజ్ ప్రాంతం.

పాట్నా సమీపంలోని జెహనాబాద్ నాగార్జున హిల్స్, బరాబర్ మధ్య యుగాలనాటి మానవ నిర్మిత గుహలు. గ్రానైట్ ను తొలిచి గుహలుగా మలిచారు. ఇవి జియో టూరిస్ట్ ప్రాంతాల జాబితాలో ఉన్నాయి.

వీటితోపాటుగా, మంత్రిత్వశాఖ కుచెందిన యూనిట్లు, కార్యాలయాలు, తమకు దగ్గరగా ఉన్న ప్రదేశాలలో స్వచ్ఛతా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.

గనుల విభాగం కార్యదర్శి శ్రీ వి.ఎల్ కాంతారావు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఐఎస్) వారి ' ఏక్ తారీక్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' శ్రమదాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు ఫరీదాబాద్లోని ఎన్ఐటి 4 గవర్నమెంట్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రిత్వశాఖకు సంబంధించిన సీనియర్ అధికారులు, సిబ్బంది ఢిల్లీలో, దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

మంత్రిత్వశాఖకు చెందిన అన్ని యూనిట్లు,దానికి అనుబంధంగా ఉన్న సంస్థలు, సబార్డినేట్ కార్యాలయాలు, జాతిపిత మహాత్మాగాంధీకి శ్రద్ధాంజలి ఘటిస్తాయి, అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేపడతాయి.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం, 2023 ను ప్రత్యేక ప్రచార కార్యక్రమం 3.0, 2023 తో అనుసంధానం చేస్తారు.

955 సజీవ గంగా తాబేళ్లను రక్షించి ఆరు మంది అక్రమ వన్యప్రాణుల వ్యాపారులను అరెస్ట్ చేసిన డీఆర్ఐ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) నిన్న నాగ్పూర్, భోపాల్, చెన్నైలలో దాడులు నిర్వహించి అక్రమంగా రవాణా చేస్తున్న వివిధ జాతులకు చెందిన 955 గంగా తాబేళ్లను స్వాధీనం చేసుకుని 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుంది.

అంతరించిపోతున్న/ ప్రమాదం ఎదుర్కొంటున్న జాతులుగా గుర్తించి రెడ్ లిస్ట్, వన్యప్రాణుల (రక్షణ) చట్టం, 1972 షెడ్యూల్ ఎ,ఎఎ లో ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చేర్చిన జాబితాలో ఉన్న ''గంగా తాబేళ్ల''ను కొందరు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి అక్రమంగా రవాణా చేస్తున్నారని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు సమాచారం అందింది. అక్రమ వ్యాపారం, ఆవాసాల క్షీణత ఈ జాతులకు ప్రధాన ముప్పుగా ఉంది. దేశంలోని వివిధ ప్రదేశాల్లో వన్యప్రాణులను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకుని తాబేళ్లను రక్షించేందుకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు జాతీయ స్థాయిలో అమలు చేయడానికి ఒక క్లిష్టమైన ప్రణాళికను రూపొందించారు.

జాతీయ స్థాయిలో అమలు చేసిన ప్రణాళికలో భాగంగా 30.09 .2023న నాగ్పూర్, భోపాల్, చెన్నైలలో దాడులు నిర్వహించిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు మొత్తం 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి సజీవంగా ఉన్న 955 ప్రత్యక్ష తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న గంగా తాబేళ్లలో ఇండియన్ దేరా తాబేలు, ఇండియన్ ఫ్లాప్ షెల్ తాబేలు, క్రౌన్ రివర్ తాబేలు, నల్ల మచ్చలు/చెరువు తాబేలు, బ్రౌన్ రూఫ్డ్ రకం తాబేళ్లు ఉన్నాయి. వన్యప్రాణి (రక్షణ) చట్టం, 1972 కింద ప్రాథమిక విచారణ జరిపిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు నేరస్థులు, స్వాధీనం చేసుకున్న గంగా తాబేళ్లను తదుపరి విచారణ కోసం సంబంధిత అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.పర్యావరణాన్ని పరిరక్షించడానికి, అక్రమ వన్యప్రాణుల అక్రమ రవాణాను నివారించడానికి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ పటిష్ట చర్యలు అమలు చేస్తోంది. గత కొన్ని నెలలుగా అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు దాడులు చేశారు. అధికారులు రక్షించిన ప్రాణుల్లో కొన్ని అంతరించిపోతున్న/ ప్రమాదం ఎదుర్కొంటున్న జాతులుగా గుర్తించి రెడ్ లిస్ట్, వన్యప్రాణుల (రక్షణ) చట్టం, 1972 షెడ్యూల్ ఎ,ఎఎ లో ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చేర్చిన జాబితాలో ఉన్నాయి. అక్రమ వ్యాపారం, మాంసం కోసం దోపిడీ, ఆవాసాల క్షీణత వల్ల ఈ జాతులు ముప్పు ఎదుర్కొంటున్నాయి.

వాణిజ్యంపై భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య జాయింట్ వర్కింగ్ గ్రూప్ 15వ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:వాణిజ్య అంశాలపై భారతదేశం, బంగ్లాదేశ్ సంయుక్త వర్కింగ్ 2023 సెప్టెంబర్ 27,27 తేదీల్లో సమావేశం అయ్యింది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో సమావేశం జరిగింది.

సమావేశానికి భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ విపుల్ బన్సల్, బంగ్లాదేశ్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ నూర్ ఎండి. మహబుబుల్ హక్ సహ అధ్యక్షత వహించారు. ఓడరేవు పరిమితుల తొలగింపు, సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం రూపకల్పన, ప్రమాణాల సమన్వయం, ప్రమాణాల పరస్పర గుర్తింపు, బంగ్లాదేశ్కు అవసరమైన నిత్యావసరాల సరఫరా, రహదారి అభివృద్ధి, రైలు సౌకర్యం, బహుళ-మోడల్ రవాణా ద్వారా రెండు దేశాల మధ్య రవాణా సౌకర్యం, కస్టమ్స్ స్టేషన్లు/ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను పటిష్టం చేయడం , సరిహద్దు సమస్యలు వంటి ద్వైపాక్షిక అంశాలు సమావేశంలో చర్చకు వచ్చాయి.

రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలు మెరుగుపరచడానికి కృషి చేయాలని , ప్రాంతీయ సహకారం, స్థిరమైన అభివృద్ధికి కృషి చేయాలని రెండు దేశాలు సమావేశంలో నిర్ణయించాయి. భవిష్యత్తులో మరింత మెరుగైన వాణిజ్య సంబంధాలు, పరస్పర ప్రయోజనం కలిగించే రంగాలపై దృష్టి సారించి పని చేయాలని సమావేశంలో రెండు దేశాల ప్రతినిధులు అంగీకరించారు.

ఆర్థిక, వాణిజ్య రంగాలకు సంబంధించి రెండు దేశాలకు ప్రయోజనం కలిగించడానికి ఏర్పాటైన భారతదేశం-బంగ్లాదేశ్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ ఆన్ ట్రేడ్ (ఏఐఉ) ఏడాదికి ఒకసారి సమావేశం అవుతుంది. కీలకమైన వాణిజ్య సంబంధిత సమస్యలు, ఆర్థిక, సాంకేతిక సహకారం, వాణిజ్య సంబంధాల విస్తరణ , రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని మరింత ఎక్కువ చేయడానికి అందుబాటులో ఉన్న వైవిధ్యభరితమైన అవకాశాలను సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. వాణిజ్య అడ్డంకులను తొలగించడం, కస్టమ్స్ విధానాలను సులభతరం చేయడం, మౌలిక సదుపాయాల మెరుగుదల, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ద్వైపాక్షిక సమస్యలను త్వరగా పరిష్కరించడంలో ఈ సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయి.

రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశం, బంగ్లాదేశ్ అనేక వాణిజ్య సులభతర చర్యలు చేపట్టాయి. ఏదైనా ఇన్ల్యాండ్ కంటైనర్ డిపో (ఎఅఆ)లో కస్టమ్స్ క్లియరెన్స్ సౌకర్యంతో మూసివేసిన కంటైనర్లలో బంగ్లాదేశ్ నుంచి భారతదేశానికి రైలు ద్వారా ఎగుమతులు చేయడానికి అనుమతి ఇస్తూ భారతదేశం 2022 మే 17వ తేదీ సర్క్యులర్లో జారీచేసింది. చట్టోగ్రామ్, మోంగ్లా పోర్ట్ (ంఅఓఖ) ద్వారా కార్యకలాపాలు ప్రారంభించి ఒప్పందాన్ని విజయవంతంగా అమలు చేయడం ప్రారంభించామని బంగ్లాదేశ్ తెలియజేసింది.

11న జెనీవాలో జరగనున్న టిఐఆర్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ కోసం భారతదేశ అభ్యర్థిత్వానికి మద్దతునిస్తున్న సిబిఐసి

న్యూఢిల్లీ, అక్టోబర్ 2:సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్స్స్ అండ్ కస్టమ్స్, ఆర్థిక మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో కలిసి టిఐఆర్ కార్నెట్స్ (టిఐఆర్ కన్వెన్షన్, 1975) కవర్ కింద అంతర్జాతీయ వస్తువుల రవాణాపై టిఐఆర్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ (టిఐఆర్ఈఎక్స్బి)లో భారతదేశ అభ్యర్థిత్వానికి మద్దతును ప్రచారం చేయడానికి కన్వెన్షన్కు కాంట్రాక్ట్ పార్టీల నుండి అంబాసిడర్లు మరియు ప్రతినిధుల కోసం నిన్న న్యూఢిల్లీలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. దీని కోసం ఎన్నికలు 11.10.2023న జెనీవాలోని పలైస్ డెస్ నేషన్స్లో టిఐఆర్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ యొక్క 81వ సెషన్లో జరగాల్సి ఉంది.

రాబోయే టిఐఆర్ఈఎక్స్బి ఎన్నికల్లో భారత అభ్యర్థి సిబిఐసి ప్రిన్సిపల్ కమిషనర్ ఉ హెడ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కస్టమ్స్ రిలేషన్స్ శ్రీ.విమల్ కుమార్ శ్రీవాస్తవ విదేశీ ప్రతినిధులకు పరిచయం చేయబడ్డారు. కన్వెన్షన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ రవాణా నెట్వర్క్లతో అనుసంధానం కావడానికి భారతదేశం ప్రయత్నిస్తోందని మరియు ప్రాంతీయ సమైక్యత, ఆర్థిక వృద్ధి మరియు భౌగోళిక రాజకీయ స్థిరత్వంలో సరిహద్దు కనెక్టివిటీకి కీలక పాత్ర ఉందని గుర్తించడం జరిగింది. టిఐఆర్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్లో భారతదేశ నిపుణుడిని ఎన్నుకోవడం ద్వారా సంబంధిత విధానాలు మరియు పద్ధతులను అమలు చేయడానికి తద్వారా బహుళ-మోడల్ రవాణా వ్యవస్థ యొక్క ప్రపంచ ఏకీకరణకు, ముఖ్యంగా టిఐఆర్ పూర్తి డిజిటలైజేషన్కు భారతదేశం గణనీయంగా దోహదపడాలని భావిస్తోంది. కన్వెన్షన్ యొక్క భౌగోళిక కవరేజీని విస్తరించాలని మరియు దక్షిణాసియా ప్రాంతంలో రవాణా ఏర్పాట్లను పునర్నిర్వచించడం కోసం దీనిని ఉపయోగించాలని భారతదేశం భావిస్తున్నట్లు కూడా హైలైట్ చేయబడింది.

రెవెన్యూ కార్యదర్శి శ్రీ సంజయ్ మల్హోత్రా సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది; ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (పశ్చిమ) శ్రీ సంజయ్ వర్మ; ప్రత్యేక కార్యదర్శి మరియు సిబిఐసి చైర్మన్, శ్రీ సంజయ్ కుమార్ అగర్వాల్; మరియు స్పెషల్ సెక్రటరీ మరియు మెంబర్ కస్టమ్స్, సిబిఐసి శ్రీ సూర్జిత్ భుజబల్తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

జెనీవాలో 11.10.2023న జరగనున్న టిఐఆర్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఎన్నికలకు భారతదేశ అభ్యర్థిత్వానికి అనేక మంది ప్రముఖులు తమ మద్దతును తెలియజేయడంతో రిసెప్షన్ విజయవంతంగా ముగిసింది.

ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ప్రధాన కార్యాలయంలో 23వ ఆవిర్భావోత్సవం నిర్వహణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (ఎఆూ) ప్రధాన కార్యాలయంలో, 01 అక్టోబర్ 2023న, 23వ ఆవిర్భావోత్సవం జరిగింది. చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఛైర్మన్, చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ (సిఐఎస్సీ) లెఫ్టినెంట్ జనరల్ జేపీ మాథ్యూ న్యూదిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, అమర వీరులకు నివాళులు అర్పించారు. 'పర్పుల్ ఫ్రాటెర్నిటీ'లోని సిబ్బందిని సీఐఎస్సీ సన్మానించారు. నిజమైన సమీకృత సాయుధ దళాల లక్ష్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని వారికి పిలుపునిచ్చారు.

ఐడీఎస్ ప్రధాన కార్యాలయాన్ని 01 అక్టోబరు 2001న ఏర్పాటు చేశారు. భారతదేశ జాతీయ భద్రత నిర్మాణం ముఖ్య లక్ష్యాన్ని నెరవేర్చడానికి త్రివిధ దళాల ఉమ్మడి సంస్థగా దీనిని ఏర్పాటు చేశారు. 'ఉమ్మడితత్వంతో విజయం' అనేది ఈ సంస్థ నినాదం. ఈ నినాదానికి అనుగుణంగా, త్రివిధ దళాల మధ్య ఏకీకరణ, భాగస్వామ్యాన్ని పెంచేందుకు వివిధ కార్యక్రమాలను ఇది చేపడుతుంది.

గత రెండు దశాబ్దాలుగా సిబ్బంది నిర్మాణం ఉ సామర్థ్యం పెంపు, సాంకేతికత నిర్వహణ, రక్షణ నిఘాను ఏకీకృతం చేయడం, సైనిక దౌత్యాన్ని ప్రోత్సహించడం, మూడు సేవల ఉమ్మడి శిక్షణను పెంచడం, మిత్ర దేశాలతోనూ ఉమ్మడి శిక్షణలో పాల్గొనడం, పరస్పర సహకార రవాణాను అభివృద్ధి చేయడం, సాయుధ దళాల కోసం కీలక కొనుగోళ్లను పెంచడం, మానవత సాయం ఉ విపత్తు సహాయ కార్యకలాపాలను (హార్డ్) నిర్వహించడం వంటి కీలక జాతీయ ప్రయత్నాలను ప్రోత్సహించడంలో రక్షణ విభాగాల ప్రయత్నాలకు ఐడీఎస్ ప్రధాన కార్యాలయం నాయకత్వం వహించింది.

డిపార్ట్మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్ (డీఎంఏ), చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ను (సీడీఎస్) ఏర్పాటు చేయడం కీలక సంస్కరణలుగా నిలిచాయి, త్రివిధ దళాల ఉమ్మడి కార్యాచరణ, అధునికీకరణ, పరివర్తనలకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇచ్చాయి.

జలవనరులు, నదుల అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ ఛత్ ఘాట్, ఐ టీ ఓ వద్ద 'పరిశుభ్రత కోసం శ్రమదానం'

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:ప్రధాన మంత్రి నుండి స్ఫూర్తిని పొందుతూ స్వచ్ఛతా హి సేవ (ఎస్ హెచ్ ఎస్), 2023 ప్రచారంలో భాగంగా జలవనరులు, నదుల అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ (డీ ఓ డబ్లూ ఆర్) 'ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్' కోసం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టమైన పిలుపు నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ ఎం సీ జీ)తో కలిసి గాంధీ జయంతి సందర్భంగా ఛత్ ఘాట్, ఐ టీ ఓ వద్ద పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పరిశుభ్రత కార్యక్రమంలో జల్ శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి, దేబశ్రీ ముఖర్జీ, నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా డైరెక్టర్ జనరల్, శ్రీ జి. అశోక్ కుమార్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సభ తో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు మరియు ఘాట్పై వీధి నాటకం ద్వారా స్వచ్ఛమైన నదుల ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారికి అవగాహన కల్పించారు. సుమారు 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని 6000 కిలోగ్రాముల వ్యర్థాలు సేకరించారు. శ్రీమతి దేబశ్రీ ముఖర్జీ మాట్లాడుతూ 'స్వచ్ఛతా హి సేవా' ప్రచారానికి పౌర ప్రమేయం ఎంతో కీలకమని, అనేక స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్ ఎం సీ జీ నేతృత్వంలోని జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని ఆమె తెలిపారు.

2023 అక్టోబరు 2న గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా జరుపుకునే స్వచ్ఛ భారత్ దివస్గా 'స్వచ్ఛత హి సేవ' ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్ ఎం సీ జీ డీ జి అశోక్ కుమార్ తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా గంగా పరివాహక రాష్ట్రాల్లోని గంగా నది మరియు దాని ఉపనదుల ఘాట్ల వెంబడి గత కొన్ని రోజులుగా నమామి గంగ మరియు అర్థ గంగ కింద పరిశుభ్రత కార్యక్రమాలు, వీధి నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నదులను, నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి కర్తవ్యమని ఆయన అన్నారు. గత ఏడాదిన్నర కాలంగా 22 కి.మీ ఢిల్లీ మార్గంలో ఎన్ ఎం సీ జీ నిర్వహిస్తున్న స్వచ్ఛ యమునా ప్రచారంలో కూడా ఇది భాగమని శ్రీ కుమార్ చెప్పారు.

జాతీయ జలవనరుల మిషన్, సెంట్రల్ వాటర్ కమిషన్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, సీ ఎస్ ఎం ఆర్ ఎస్, ఎన్ డబ్ల్యూ డీ ఏ మొదలైన వాటితో సహా జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన సంస్థలు కూడా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఢిల్లీ జల్ బోర్డ్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ, ఎన్ జీ ఓ ల వాలంటీర్లు ట్రీ క్రేజ్, వై ఎస్ ఎస్, ఎస్ వై ఏ, వై పీ ఎఫ్, ఎఫ్ ఓ వై, పర్యావరణ్ సంరక్షణ , భారతీయం, సాక్షం భూమి ఫౌండేషన్, పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు, గంగా విచార్ మంచ్ నుండి వాలంటీర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎన్ ఎం సీ జీ తో చేతులు కలిపారు. కార్యక్రమ సమయంలో ఘాట్ను ఘన వ్యర్థాల తొలగించడం పై దృష్టి సారించింది. దక్షిణ ఢిల్లీలోని కాళింది కుంజ్ ఘాట్లో స్వచ్ఛంద సంస్థలు కూ

అత్యధిక మంది క్రీడాకారులు ఒలంపిక్‌లో ఆడేలా తీర్చిదిద్దడమే ధ్యేయం- శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 3: తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక మంది క్రీడాకారులను ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనేలా చేయటమే తమ ధ్యేయమని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా, హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేసీఆర్ క్రీడ సామాగ్రి కిట్ల రాష్ట్ర స్థాయి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పేరు, ప్రఖ్యాతులు సంపాదించడమే కాకుండా, ప్రతి వ్యక్తి రాష్ట్రంలో ఆరోగ్యవంతంగా జీవించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగానే మూడున్నర సంవత్సరాల క్రితం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలన్న తమ ఆలోచనకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు తోడ్పాటును అందించడంతో రాష్ట్రంలో మొదటి విడత 18 వేలు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, ఇప్పుడు సుమారు 25 వేల గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

దేశంలోనే అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు, క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందని వెల్లడించారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సీఎం కప్ క్రీడలను కొనసాగిస్తామని తెలిపారు. ఒకప్పుడు మహబూబ్ నగర్ జిల్లా కరువు, కాటకాలతో, వలసలతో అల్లాడిపోయేదని, 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపీగా ఉన్న సమయంలో స్వయంగా వీటన్నిటిని చూశారని, అలాంటి జిల్లాను రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లా రూపురేఖలు మార్చడం జరిగిందని చెప్పారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి పథకాలకు రూపకల్పన చేయగా, అధికారులు ఒక జట్టుగా ఏర్పడి అమలు చేస్తున్నందున ఆయన అధికారులు, సిబ్బందిని అభినందించారు. జిల్లాలో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద ఐదు రిజర్వాయర్లు పూర్తి చేయడం జరిగిందని, జిల్లా ప్రజలు వలసపోకుండా ఇక్కడే ఉండేలా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను సత్యశ్యామలం చేస్తున్నామని తెలిపారు.

భవిష్యత్తులో పాలమూరులో జన్మించి ఉంటే బాగుండేదని ప్రతి ఒక్కరికీ అనిపించే విధంగా చేస్తామన్నారు. క్రీడాకారులు సామాగ్రిని వినియోగించుకోవాలని కోరారు. క్రీడలతో పాటు పర్యాటక శాఖ ద్వారా జాతీయ స్థాయిలో ఉత్తమ పర్యాటక గ్రామాలను గుర్తింపు తీసుకువచ్చామని, ఆర్కియాలజీ ద్వారా గుర్తింపు తెస్తున్నామని, అదేవిధంగా యువజన శాఖ ద్వారా 50వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, ఎక్సైజ్ శాఖ ద్వారా నాలుగు కోట్ల 30లక్షల ఈత చెట్లు పెంచామని తెలిపారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి స్పోర్ట్స్ కిట్స్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏ రాష్ట్రం లేదని తెలిపారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న గొప్ప ఆశయంతో చేపట్టిన ఈ పథకం ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ కి దక్కుతుందన్నారు. క్రీడా సామాగ్రి పంపిణీ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతకుమారి మాట్లాడుతూ? ఒకప్పుడు కరువు, కాటకాలకు నిలయంగా ఉన్న మహబూబ్ నగర్ జిల్లా ఎవరు నమ్మటానికి వీలులేని విధంగా అభివృద్ధి చెంది రూపురేఖలు మారిపోయాయన్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా పచ్చదనం, చెట్లు, చెరువులు మత్తడి దుంకుతున్నాయని అన్నారు. తన సర్వీస్ లో కరువుతో పాటు, కలకలలాడే పాడిపంటలను రెండు మహబూబ్ నగర్ జిల్లాలో చూశానన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా 18000 పైగా గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, 25వేల కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ లను పంపిణీ చేస్తున్నామని, ఒక్కొక్క కిట్టులో 50వేల రూపాయల పైబడిన విలువైన క్రీడా సామాగ్రి ఇందులో ఉన్నాయన్నారు. వీటితో పాటు టీ షర్టులను సైతం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తి చేసుకున్నామని, ఇప్పుడు కేసీఆర్ క్రీడాకిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. జిల్లాకు 369 కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు వచ్చాయని, కిట్లతోపాటు 75 టీ షర్టు కూడా ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం మంత్రి వాలీబాల్, కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ లక్ష్మి, రెవెన్యూ అదనపు కలెక్టర్లు ఎస్.మోహన్ రావు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ యాదయ్య, హన్వాడ ఎంపీపీ బాలరాజు, జడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి, సర్పంచి రేవతి, మహబూబ్ నగర్ ఎంపీపీ సుధాశ్రీ, జడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ అనిత, జిల్లా యువజన, క్రీడలు అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో రైలు ప్రారంభం.. రైల్వే అధికారుల వైఖరి పట్ల బీఆర్ఎస్ కార్యకర్తల నిరసన

సిద్దిపేట, అక్టోబర్ 3:సిద్దిపేట నూతన రైల్వే స్టేషన్‌లో రైలు ప్రారంభం సందర్భంగా రైల్వే అధికారుల వైఖరి పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవ ప్లెక్సీలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోటోలు వేయకపోవడం పట్ల కార్యకర్తల ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే అధికారులకు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు.

రైల్వే లైన్ ఏర్పాటు, భూసేకరణ, స్టేషన్ల నిర్మాణం కోసం 60 శాతం నిధులు(సుమారు రూ. 1200 కోట్లు) కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటోను, రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేసిన మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోటోలు వేయకపోవడం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.

పలు కార్యక్రమాలు చేపట్టిన 'ఏక్ తారీఖ్, ఏక్ ఘంటా, ఏక్‌సాథ్'

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:ఆదివారం నాడు న్యూఢిల్లీ లోని ఓఖ్లా ఫేజ్ 1 డవలప్మెంట్ ఫెసిలిటేషన్ సెంటర్లో , చెత్త రహిత భారతావని ఇతివృత్తంతో శ్రమదాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది.

పరిశుభ్ర భారతావనిని నిర్మించేందుకు చేపట్టిన పటిష్ట కార్యక్రమం ఇది. ఎం.ఎస్.ఎం. ఇ మంత్రిత్వశాఖ, దేశవ్యాప్తంగాగల తమ సంస్థ కార్యాలయాల తో కలిసి మెగా స్వచ్ఛతా కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టింది.

స్వచ్ఛతా హి సేవ, శ్రమదాన్ కు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను , జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేశారు.

ప్రాంతాల వారీగా నోడల్ ఆఫీసర్లకు స్వచ్ఛతా కార్యక్రమాలకు సంబంధించి బాధ్యతలు అప్పచెప్పారు. పారిశుధ్యం, తోటలు శుభ్రంగా ఉంచడం, ఇతర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్రప్రభుత్వ పారిశుధ్య విభాగాలతో కలసి ఎంపిక చేసిన ప్రాంతాలలో పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

రోడ్లను శుభ్రపరచడం, కాలనీ పార్కులను అందంగా తీర్చిదిద్దడం. మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం,వంటి వాటిని ఈ సందర్భంగా చేపట్టారు.

ఎం.ఎస్.ఎం.ఇ అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఎం. ఇ కార్యదర్శి ఈ శ్రమదాన్ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. స్వచ్ఛతా కార్యక్రమంలో సుమారు 200 మందికిపైగా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక కమ్యూనిటీలనుంచి పౌరులు, ఓక్లాలో వివిధ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లోని ఆఫీస్ బేరర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొని సుమారు 25 వేల చదరపు అడుగుల ప్రాంతంలో పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టి, చెత్త రహిత ప్రదేశంగా తీర్చిదిద్దారు.

సమీపంలోని మెట్రో స్టేషన్, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాలలో పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఎం.ఎస్.ఎం.ఇ కార్యదర్శి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ప్రజల చేత స్వచ్ఛతా ప్రమాణం చేయించారు. తమ పొరుగున ఉన్న ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సూచించారు.

తద్వారా స్వచ్ఛత సాకారమవుతుందన్నారు.

బాల,బాలికలకు ఫుట్‌బాల్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడం ఎంఒఇ, ఫీఫా, ఎఐఎఫ్ఎఫ్ లక్ష్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:పాఠశాలలకు ఫుట్‌బాల్ (ఫుట్‌బాల్ ఫర్ స్కూల్స్ - ఎఫ్4ఎస్) అన్నది ఫెడరేషన్ ఇంటర్నేషనేల్ డి ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఎఫ్ఐఎఫ్ఎ- ఫీఫా) నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం. దేశంలో ఈ కార్యక్రమాన్ని ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఎఐఎఫ్ఎఫ్), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఎఐ) మద్దతుతో విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో పాఠశాల విద్యద అక్షరాస్యత విభాగం అమలు చేస్తోంది. ఎఫ్4ఎస్‌లో భాగంగా 2 అక్టోబర్ 2023న ఒడిషాలోని సంభల్‌పూర్‌లో రెండు రోజుల సామర్థ్య నిర్మాణ మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఫీఫా నిర్వహిస్తోంది. ఇందులో రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు, కెవిఎస్, ఎన్‌విఎస్, ఎఐఎఫ్ఎఫ్‌లకు చెందిన 95మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు/ ట్రైనీలు పాలుపంచుకున్నారు. ఇటువంటి రెండు కార్యక్రమాలను పూణెలోనూ, బెంగళూరులోనూ 5-6 అక్టోబర్ 2023న నిర్వహించనున్నారు. ఇందులో సుమారు 200 మంది (వీటిలో 100 మంది చొప్పున) భాగస్వాములు పాలుపంచుకోనున్నారు.

ఈ శిక్షణానంతరం ఈ టీచర్లు/ ట్రైనీలు తదుపరి స్థాయిలో సామర్థ్య నిర్మాణాన్ని మరింతగా పెంచుకోవడానికి రాష్ట్ర స్థాయిలో మాస్టర్ ట్రైనర్‌లుగా పరిగణిస్తారు.

రెండు రోజుల మాస్టర్ శిక్షణ కార్యక్రమం ఒడిషాలోని సంభల్‌పూర్‌లో సోమవారం ప్రారంభం అయింది.

ఫీఫా నుంచి 3 మాస్టర్ ట్రైనర్లు, ఎఐఎఫ్ఎఫ్ నుంచి ఒక ప్రతినిధి, పాఠశాల విద్యద అక్షరాస్యత విభాగం. కెవిఎస్, ఎన్‌విఎస్ నుంచి ఇద్దరు చొప్పున పాలుపంచుకున్నారు. పాలుపంచుకున్నవారిలో 95 మంది (67 పురుషులు, 28మంది మహిళలు) 13 రాష్ట్రాలు, కెవిఎస్, ఎన్‌విఎస్, ఎఐఎఫ్ఎఫ్ నుంచి శిక్షణకు హాజరవుతున్నారు.

విద్యా మంత్రిత్వ శాఖ, ఎఐఎఫ్ఎఫ్, ఫీఫా మధ్య 30 అక్టోబర్ 2022న అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఇందుకోసం మంత్రిత్వ శాఖ జవహర్ నవోదయ విద్యాలయను నోడల్ సంస్థ బాధ్యత లను అప్పగించింది.

ఈ కార్యక్రమం 11.15 లక్షల ఫుట్‌బాల్‌లు, వాటి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, కోచ్‌లతో ప్రభుత్వ పాఠశాలలకు సాధికారతను కల్పిస్తుంది. ఈ బంతులను దేశవ్యాప్తంగా పాఠశాల మధ్య పంపిణీ చేస్తారు.

ఎఫ్4ఎస్ సుమారు 700 మిలియన్ల పిల్లల విద్య, అభివృద్ధి, సాధికారతకు తోడ్పడాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంబంధిత అధికారులు, వాటాదారుల భాగస్వామ్యంతో విద్యా వ్యవస్థలో ఫుట్‌బాల్ కార్యకలాపాలను చేర్చడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాల,బాలికలకు ఫుట్‌బాల్ ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఇది ప్రయత్నిస్తుంది. ఎఫ్4ఎస్ భారతదేశంలో ఫీఫా ద్వారా ప్రారంభమైంది.

టాంజానియా పర్యటనలో ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని బలోపేతం చేయనున్న భారత సైన్యాధిపతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:భారత చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సీవోఏఎస్) జనరల్ మనోజ్ పాండే, ఈ నెల 2-5 తేదీల్లో పర్యటన కోసం టాంజానియా బయలుదేరారు. రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం ఈ పర్యటన ఉద్దేశం.

టాంజానియా రాజధాని దార్ ఎస్ సలామ్, చారిత్రక నగరం జాంజిబార్, అరుషాను సీవోఏఎస్ సందర్శిస్తారు. టాంజానియా ప్రముఖులు, సీనియర్ అధికారులతో సమావేశాల్లో పాల్గొంటారు. యూనియన్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా అధ్యక్షురాలు సామియా సులుహు హసన్‌తోనూ సీవోఏఎస్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు.

పర్యటనలో భాగంగా, టాంజానియా రక్షణ మంత్రి డా. స్టెర్గోమెనా లారెన్స్ టాక్స్, సైన్యాధిపతి జనరల్ జాకబ్ జాన్ ముంగాడాతో సీవోఏఎస్ చర్చలు జరుపుతారు. జాంజిబార్‌ను కూడా సీవోఏఎస్ సందర్శించి, జాంజిబార్ అధ్యక్షుడు డా. హుస్సేన్ అలీ మ్వినీతో సమావేశం అవుతారు. 101వ పదాతిదళ బ్రిగేడ్ కమాండర్ జనరల్ సైదీ హమీసి సైదీతో ముఖాముఖి కూడా ఈ పర్యటనలో ఉంది.

జనరల్ మనోజ్ పాండే, 'నేషనల్ డిఫెన్స్ కాలేజ్'లో ప్రసంగిస్తారు, అధ్యాపకులతో సంభాషిస్తారు. దులూటీలోని 'కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజ్' కమాండెంట్ బ్రిగేడియర్ జనరల్ స్టీఫెన్ జస్టిస్ మంకండేతోనూ జనరల్ మనోజ్ పాండే సమావేశం అవుతారు.

దార్-ఎస్-సలామ్‌లో నిర్వహించే 2వ 'ఇండియా టాంజానియా మినీ డిఫెక్స్‌పో'ను సీవోఏఎస్ సందర్శిస్తారు. భారతదేశ స్వదేశీ రక్షణ పరిశ్రమ నైపుణ్యాన్ని ఈ ఎక్స్‌పో ప్రదర్శిస్తుంది.

భారత్-టాంజానియా మధ్య ద్వైపాక్షిక రక్షణ సంబంధాలు బలంగా ఉన్నాయి. 2003 అక్టోబరులో, రక్షణ సహకారంపై ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు చేయడం ఈ బంధానికి బలమైన పునాదిని వేసింది. ఈ సంవత్సరం జూన్ 28, 29 తేదీల్లో అరుషాలో జరిగిన 'ఇండియా-టాంజానియా జాయింట్ డిఫెన్స్ కోఆపరేషన్ కమిటీ' రెండో సమావేశం ఈ సహకారాన్ని మరింత బలపరిచింది.

టాంజానియా సైన్యం, గత ఐదేళ్లుగా భారతదేశంలో యూఎన్ శాంతి పరిరక్షక శిక్షణ తీసుకుంటోంది. దులూటీలోని 'కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజ్'లో 2017 సంవత్సరం నుంచి భారత సైన్యానికి చెందిన ఒక బృందం శిక్షణ ఇస్తోంది.

రెండు దేశాల మధ్య బలమైన సైనిక సహకారానికి గుర్తుగా టాంజానియా సైనిక ప్రతినిధులు తరచుగా భారత్‌ను సందర్శిస్తున్నారు. ఇటీవలి కాలంలో, టాంజానియా ప్రతినిధులు ఏరో ఇండియా 23, ఇండో ఆఫ్రికా ఆర్మీ చీఫ్స్ కాన్‌కేవ్-23, అఫిందెక్స్-23లో పాల్గొన్నారు. డెఫ్ ఎక్స్‌పో 22 సమయంలోనూ టాంజానియా సీనియర్ సైనిక అధికారులు భారతదేశాన్ని సందర్శించారు. ఇటీవల 13వ ఐపీఏసీసీ, 47వ ఐపీఏఎంఎస్, 9వ సెల్ఫ్ 23లోనూ పాల్గొన్నారు.

సీవోఏఎస్ పర్యటన, భారత్-టాంజానియా మధ్య ఉన్నత స్థాయి ద్వైపాక్షిక రక్షణ ఒప్పందాలు, సంబంధాలను మరింత పటిష్టం చేస్తుంది. ఇప్పటికే ఉన్న సహకారాన్ని నిలుపుకోవడంతో పాటు, బలమైన భవిష్యత్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేసేలా పర్యటన సాగుతుంది.

ప్రతిపక్షాలు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మరు- ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, అక్టోబర్ 3:ఎన్ని దొంగ హామీలు ఇచ్చినా.. ఎన్ని అసత్యపు ప్రచారాలు చేసినా ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపి లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం నియోజకవర్గంలోని ఎలిగేడు మండలం లోకపేట, ముప్పిరితోట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి గత తొమ్మిదిన్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్నరన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆరు గ్యారెంటీ స్కీములని కాంగ్రెస్ ప్రజలను నమ్మించాలని ప్రయత్నిస్తున్నా వారు నమ్మడం లేదన్నారు.

కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు, రైతు బీమా, బీసీ బంధు, మైనార్టీ బంధు, దళిత బంధు, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు లాంటి ఒక్క పథకం కూడా ఎందుకు అమలు చేయడం లేదన్నారు. మొండి చేతికి ఓటు వేస్తే తిరిగి కరెంటు, నీటి కష్టాలు వస్తాయన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కేటీఆర్ సభకు వచ్చిన జనాన్ని చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. మరోసారి ఓటమి తప్పదని బెంగ పట్టుకుందని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారన్నారు. రెండేళ్ల పాటు కరోనా విపత్కర పరిస్థితులున్నా నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామన్నారు.

సీఎం కేసీఆర్ దార్శనికతతో పెద్దపల్లి జిల్లా అయిందన్నారు. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో కూడా ప్రజలు గులాబీ పార్టీ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ మండిగ రేణుక రాజనర్సు, మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, ఛైర్మెన్ విజయ భాస్కర్ రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ సుధాకర్ రావు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మాడ కొండాల్ రెడ్డి, సర్పంచ్ లు వేణు, ఐలయ్య, ఎంపీటీసీ ఎల్లమ్మ, మాజీ సర్పంచ్ ప్రసాద రావు, రైతు సమితి కో ఆర్డినేటర్ రాములుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాస్కర్ రావు సమక్షంలో బీజేపి నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నల్గొండ, అక్టోబర్ 3: జిల్లాలో బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

పార్టీలో చేరిన వారిలో పుట్టల మధు, నెమ్మది రజిని.నాకేరెకంటి. కిరణ్.దైద ధర్మయ్య. (కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్). పూట్టల ఎల్లమ్మ. పుట్టల సుమంత్. దైద జానయ్య. పుట్టల వేణు, గుడుగుంట్ల విజయ్, పెదమామ్. మహేష్, వడ్డే చంటి. పుట్టల వెంకటమ్మ, మోటం కనకయ్య, పుట్టల మధు, నాగవేల్లి యాదగిరి మచ్చ సైదులు. తదితరులు ఉన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వేములపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో వెల్లడైన అంశాలపై ప్రభుత్వ నైరాశ్యాన్ని వెల్లడిస్తోంది-కాంగ్రెస్ నేత పవన్ ఖేరా

న్యూఢిల్లీ అక్టోబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: చైనాతో సంబంధాలున్నాయనే పేరుతో ఆన్‌లైన్ పోర్టల్ న్యూస్‌క్లిక్ జర్నలిస్టులు, ఉద్యోగుల ఇండ్లపై ఢిల్లీ పోలీసుల దాడుల ఘటనపై కాంగ్రెస్ స్పందించింది. న్యూస్‌క్లిక్ జర్నలిస్టులపై ఉదయాన్నే దాడులు చేపట్టడం బిహార్‌లో చేపట్టిన కులగణనలో వెల్లడైన అంశాలపై ప్రభుత్వ నైరాశ్యాన్ని వెల్లడిస్తోందని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఆరోపించారు.బిహార్ కులగణనలో సంచలన వివరాలు వెలుగుచూడటం, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో జర్నలిస్టులపై దాడులకు తెగబడి ప్రజల దృష్టి మరల్చే ఎత్తుగడలకు తెరలేపిందని పేర్కొన్నారు. కేంద్ర పాలకుల ముందు ప్రశ్నలు తలెత్తినప్పుడల్లా వారు తప్పించుకునే ధోరణినే ఆశ్రయిస్తారని ట్విట్టర్ వేదికగా పవన్ ఖేరా ఎద్దేవా చేశారు.ఆగస్ట్ 17న ఉగ్రవాద వ్యతిరేక చట్టం, చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణ చట్టం (యూఏపీఏ) కింద ఆగస్ట్ 17న నమోదైన కేసు ఆధారంగా ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ మంగళవారం ఉదయం ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌లోని 30 ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. దాడుల సందర్భంగా పోలీసులు వీరి నుంచి ల్యాప్‌టాప్స్, మొబైల్ ఫోన్లు, హార్డ్ డిస్క్‌ల డేటా డంప్స్ సహా ఎలక్ట్రానిక్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానితుల చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవచ్చని ఈడీ సమాచారం చేరవేసిన నేపథ్యంలో ఈ సోదాలు చేపట్టారు.

ఢిల్లీ కంటోన్మెంట్‌లో స్వచ్ఛతా హి సేవ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:'స్వచ్ఛతా హి సేవా' ప్రచారంలో భాగంగా ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం 'ఏక్ తారిఖ్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' ను ఢిల్లీ కాంట్ లోని డిఫెన్స్ అకౌంట్స్ (అఉఆం) ప్రాంగణంలో అక్టోబరు 01, 2023న రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. రక్షణ మంత్రి శ్రమదానం ద్వారా పరిశుభ్రత, పరిసరాల సుందరీకరణ మరియు మొక్కలు నాటడం వంటి కార్యకలాపాలకు నాయకత్వం వహించారు.

రక్షణ మంత్రి సఫాయి కర్మచారులతో సంభాషించారు, ప్రాంగణ పరిశుభ్రత పాటించడం లో వారి ప్రయత్నాలను ప్రశంసించారు. జాతిపిత మహాత్మాగాంధీ 'స్వచ్ఛ భారత్' కలను సాకారం చేసేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రారంభించిన సామూహిక సామాజిక ఉద్యమాన్ని ఉత్సాహంతో అంకితభావంతో కొనసాగించాలని మరియు ముందుకు తీసుకెళ్లాలని ఆయన వారికి స్ఫూర్తినిచ్చారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఫైనాన్షియల్ అడ్వైజర్ (డిఫెన్స్ సర్వీస్) శ్రీమతి రసిక చౌబే మరియు సీ జీ డీ ఏ సీ జీ డీ ఏ శ్రీ

వరంగల్ జిల్లాలో కాంగ్రెస్‌కు షాక్..బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

వరంగల్, అక్టోబర్ 3:సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీ రామరక్ష అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం వరంగల్‌లోని 44వ డివిజన్‌లో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణతో పాటు దాదాపు 500మంది ఎమ్మెల్యే అరూరి రమేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. యువత స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఎదురులేదన్నారు.

అభివృద్ధి, సంక్షేమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు సరైన గుర్తింపు ఉంటుందని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమరిటన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీవర్ హాస్పిటల్ ఇంపేషెంట్స్ కి పండ్ల పంపిణీ

హైదరాబాద్ అక్టోబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఇంపేషెంట్స్ కి సమరిటన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సమరిటన్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ శ్రీ డేవిడ్ ప్రేమ్ కుమార్ పండ్ల పంపిణీ కార్యక్రమం జరిపించారు. దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్. ఏ. జయ లక్ష్మి ఆర్ఎం, శ్రీ గంధం బాలరాజ్ బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ ఐజాక్ రాజ్ ల్యాబ్ టెక్నీషియన్ అల్లం చంద్రశేఖర్ ఇరుగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి సహకరించిన హాస్పిటల్ యజమాని యస్లకి మరియు సిబ్బదికి సమారిటన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్టే శ్రీ. డేవిడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సాహపూరితమైన వేలంపాటతో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్

-పూల్‌లోని 215 మంది ఆటగాళ్ల సేవలను పొందేందుకు పోటీలో ఉన్న 16 జట్లు చురుకుగా వేలంలో పాల్గొంటున్నాయి

-ఐదు వారాల ఫెస్టివల్‌లో నాలుగు జట్లతో కూడిన నాలుగు గ్రూపులు లీగ్ ఫార్మాట్‌లో ఉంటాయి

హైదరాబాద్, అక్టోబర్ 3 (ఎక్స్ ప్రెస్ స్పెవ్ స్); హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ నగరంలో శ్రీనిధి యూనివర్శిటీ తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (టిపిజిఎల్) మూడవ ఎడిషన్‌ను నిర్వహించడానికి పూర్తిగా సన్నద్ధమైనది. ఔత్సాహిక గోల్ఫ్ క్రీడాకారులని ప్రోత్సహించే రీతిలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ఇది. ఉత్సాహపూరితమైన మద్దతుదారులు మరియు స్పాన్సర్‌ల బృందం తోడ్పాటుతో ఈ లీగ్ ప్రతి సీజన్‌లో అభివృద్ధి చెందుతోంది. గత సంవత్సరం ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో, విజయవంతమైన టోర్నమెంట్‌ను పూర్తి చేసేందుకు శ్రీనిధియన్ థండర్‌బోల్ట్స్ విల్లాజియో హైలాండర్స్‌ను 4 – 2 తేడాతో ఓడించింది. తద్వారా టైటిల్ స్పాన్సర్‌లకు ఉత్సాహపూరితమైన టోర్నమెంట్ గా నిలిచింది.

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక గోల్ఫ్ క్లబ్ నవ శకానికి నాంది పలికేందుకు ఇటీవల నిర్మించిన న్యూ క్లబ్‌హౌస్‌లో విజయవంతమైన వేలంతో మూడో సీజన్ ఆరంభానికి వేదిక సిద్ధమైంది. ఔత్సాహిక నైపుణ్యం యొక్క ఉన్నత ప్రమాణాన్ని కొనసాగిస్తూ ఈవెంట్‌ను నిర్వహించే నలుగురు సభ్యుల పాలక మండలి ద్వారా టిపిజిఎల్ చురుకుగా నిర్వహించబడుతుంది. ఈ కౌన్సిల్‌లో చైర్మన్ జయంత్ ఠాగూర్ టిపిజిఎల్ నిర్వాహక బృందానికి నాయకత్వం వహిస్తారు. అతనికి టి. అజయ్ రెడ్డి (వైస్ చైర్మన్), మరియు సభ్యులు డి. వందిత్ రెడ్డి మరియు ఉత్తమ్ సింఘాల్ మద్దతు ఇస్తున్నారు. ఈ సీజన్‌ను ప్రారంభించడం వేలం ద్వారా నిర్వహించబడింది, దీనికి కౌన్సిల్ యొక్క పదహారు మంది ప్రత్యేక ఆహ్వానితులు హాజరు కావటం తో పాటుగా మద్దతు ఇచ్చారు.జయంత్ ఠాగూర్, ప్రెసిడెంట్, హెచ్జిఏ మాట్లాడుతూ గోల్ఫింగ్ కమ్యూనిటీ కోసం మరో లీగ్‌ని నిర్వహించడం పట్ల మేము సంతోషిస్తున్నామన్నారు. నగర గోల్ఫ్ క్రీడాకారులు ఈ మార్క్యూ ఈవెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ఉ నగరం లో గోల్ఫ్ కోర్స్ పట్ల ఉత్సాహం తారాస్థాయిలో ఉందని శ్రీ వందిత్ రెడ్డి చెప్పారు. పోటీలో ఉన్న 16 జట్లు పూల్‌లోని 215 మంది ఆటగాళ్ల సేవలను కొనసాగించేందుకు చురుకుగా వేలం లో పాల్గొంటున్నాయి. ఐదు వారాల ఫెస్టివల్‌లో నాలుగు జట్లతో కూడిన నాలుగు గ్రూపులు లీగ్ ఫార్మాట్‌లో ఉంటాయి. క్వార్టర్‌ఫైనల్ నుంచి ప్రతి గ్రూప్‌లోని మొదటి రెండు జట్లు నాకౌట్ దశకు చేరుకుంటాయి.

అహ్మద్‌గూడలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 3 : 'సీఎం కేసీఆర్ నిరుపేదల సొంతింటి కల నిజం చేసిండు.. పేదల ఆత్మగౌరవ కోసం ఆయన డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇచ్చిండు..' అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ అహ్మద్‌గూడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను మల్కాజ్‌గిరి నియోజక వర్గంలో 1845, అంబర్‌పేట నియోజకవర్గానికి 120 మంది లబ్ధిదారులకు కేటాయించారు. సోమవారం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేసిన మంత్రి మల్లారెడ్డి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ స్థానంలో నిలిపా రన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లను అన్ని వసతులతో నిర్మించి ఇచ్చారని చెప్పారు. దళిత బంధు, రైతుబంధు, బీసీ బంధు, కుల వృత్తులకు చేయూత, గృహలక్ష్మి కింద రూ.3లక్షల ఆర్థిక సాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజా సంక్షేమానికి సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. గాంధీజీ కలలు కన్నట్టు రాష్ట్రంలో ఉన్న 12,769 గ్రామాల్లో అందంగా తీర్చిదిద్దారన్నారు.

హరితహారం, ప్రకృతి వనాలతో పల్లెలు, పట్టణాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు. విద్యా, వైద్యం మెరుగుపడిందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన వెయ్యి గురుకులాల్లో 6 లక్షల మంది విద్యార్థులకు చదువుతున్నారని తెలిపారు. గురుకులాల ద్వారా పేద విద్యార్థులకు ఆంగ్ల విద్యను అందిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు స్థానం లేదని, బీఆర్ఎస్‌కే ఓటు వేయడానికి ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు.

మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో సుమారు రూ. 19,260 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:ఈరోజు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో దాదాపు రూ. 19,260 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, ఇంకొన్నిటిని జాతికి అంకితం చేశారు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ. ఈ ప్రాజెక్టులలో ఢిల్లీ-వడోదర ఎక్స్‌ప్రెస్‌వే అంకితం, పీఎంఏవై కింద నిర్మించిన 2.2 లక్షల ఇళ్ళ గృహ ప్రవేశం, పీఎంఏవై-అర్బన్ కింద నిర్మించిన గృహాల అంకితం, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద 9 ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఐఐటీ ఇండోర్ అకడమిక్ భవనాన్ని అంకితం చేయడం, క్యాంపస్‌లో హాస్టల్, ఇతర భవనాలకు, ఇండోర్‌లో మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్క్ కు శంకుస్థాపన చేయడం ఈ జాబితా లో కార్యక్రమాలు.

గ్వాలియర్ భూమి శౌర్యానికి, ఆత్మగౌరవానికి, గర్వానికి, సంగీతానికి, రుచికి, ఆవపిండికి ప్రతీక అని సభను ఉద్దేశించి ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఈ భూమి దేశానికి ఎంతో మంది విప్లవకారులను తయారు చేసిందని, అలాగే సాయుధ దళాల్లో పని చేసే వారిని కూడా తయారు చేసిందన్నారు. గ్వాలియర్ భూమి పాలక విధానాలను, నాయకత్వాన్ని అందించిందని అన్నారు. రాజమాత విజయ రాజే సింధియా, కుషాభౌ ఠాక్రే, అటల్ బిహారీ వాజ్‌పేయిలను ఈ సందర్భంగా ప్రధాని ఉదహరించారు. "గ్వాలియర్ భూమి స్వతహాగా ఒక ప్రేరణ", దేశం కోసం నేల పుత్రులు తమ ప్రాణాలను త్యాగం చేశారని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు.

ఈ తరం ప్రజలకు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనే అవకాశం రానప్పటికీ భారతదేశాన్ని అభివృద్ధి చేసి సుసంపన్నంగా మార్చే బాధ్యత మనపై ఖచ్చితంగా ఉందని ప్రధాన మంత్రి అన్నారు. ఏయే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తున్నామో, వేటిని జాతికి అంకితం చేస్తున్నామో ప్రస్తావిస్తూ, ఏడాది లో అనేక ప్రభుత్వాలు తీసుకురా లేకపోయిన వీటిని తమ ప్రభుత్వం ఒక్క రోజులో ఇన్ని ప్రాజెక్టులను తీసుకువస్తోందని ప్రధాని అన్నారు.

దసరా దీపావళి, ధన్‌తేరస్‌లకు ముందు దాదాపు 2 లక్షల కుటుంబాలు గృహ ప్రవేశం చేస్తున్నాయని, అనేక కనెక్టివిటీ ప్రాజెక్టులను అందిస్తున్నామని ప్రధాని మోదీ చెప్పారు. ఉజ్జయినిలోని విక్రమ్ ఉద్యోగ్‌పురి, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ మధ్యప్రదేశ్ పారిశ్రామిక వృద్ధికి ఊతమిస్తాయని ఆయన అన్నారు. గ్వాలియర్ ఐఐటీలో కొత్త ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద విదిషా, బైతుల్, కట్నీ, బుర్హాన్‌పూర్, నార్సింగ్‌పూర్, దావోహ్, షాజాపూర్‌లలో కొత్త ఆరోగ్య కేంద్రాల గురించి ఆయన మాట్లాడారు.

అన్ని అభివృద్ధి పథకాల కోసం డబుల్ ఇంజన్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రధాన మంత్రి అభివర్ణించారు. అక్కడ ఢిల్లీ ఇక్కడ భోపాల్‌లో ప్రజలకు అంకితమైన అదే సూత్రాలతో కూడిన ప్రభుత్వం ఉన్నప్పుడే అభివృద్ధిలో వేగం పెరుగుతుందని ఆయన నొక్కి చెప్పారు. అందుకే, మధ్యప్రదేశ్ ప్రజలు డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని ప్రధాని అన్నారు. "డబుల్ ఇంజన్ అంటే మధ్యప్రదేశ్ రెట్టింపు అభివృద్ధి" అని శ్రీ మోదీ అన్నారు.

గత కొన్ని సంవత్సరాలలో, ప్రభుత్వం మధ్యప్రదేశ్‌ను 'బీమారు రాజ్య' (వెనుకబడిన రాష్ట్రం) నుండి దేశంలోని మొదటి 10 రాష్ట్రాలలో ఒకటిగా మార్చిందని ప్రధాని ఉద్ఘాటించారు. "ఇక్కడి నుండి", "ప్రభుత్వం మధ్యప్రదేశ్‌ను భారతదేశంలోని మొదటి 3 రాష్ట్రాలకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది." మధ్యప్రదేశ్‌ను మొదటి 3 రాష్ట్రాల స్థానానికి చేర్చే బాధ్యత కలిగిన పౌరులుగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆయన కోరారు.

ప్రపంచం తన భవిష్యత్తును భారతదేశంలోనే చూస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. భారత్ కేవలం 9 ఏళ్లలో 10వ స్థానం నుంచి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. భారతదేశం సాగిస్తున్న ఈ పయనంపై నమ్మకం లేని వారిని ఆయన విమర్శించారు. "రాబోయే ప్రభుత్వ హయాంలో, భారతదేశం ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలలోకి వస్తుందని మోదీ హామీ" అని అన్నారు.

"పేదలు, దళితులు, వెనుకబడిన, గిరిజన కుటుంబాలకు మోదీ పక్కా గృహాలను హామీ ఇచ్చారు", దేశంలో ఇప్పటివరకు 4 కోట్ల కుటుంబాలకు పక్కా గృహాలు అందజేశామని ప్రధాని ఉద్ఘాటించారు. మధ్యప్రదేశ్‌లో, నిరుపేద కుటుంబాలకు ఇప్పటివరకు లక్షలాది గృహాలను అందజేశామని, ఈరోజు కూడా అనేక గృహాలను ప్రారంభించామని ప్రధాని చెప్పారు. గత ప్రభుత్వాన్ని ఎండగడుతూ, మోసపూరిత పథకాలు, పేదలకు పంపిణీ చేసిన గృహాల నాణ్యత తక్కువగా ఉన్నందున ప్రధాన మంత్రి విచారం వ్యక్తం చేశారు. అందుకు భిన్నంగా, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అందజేసే ఇళ్లను లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తున్నామని, సాంకేతిక పరిజ్ఞానంతో పురోగతిని పర్యవేక్షించిన తర్వాత నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నామని ప్రధాని చెప్పారు. ఇళ్లలో మరుగుదొడ్లు, విద్యుత్, కుళాయి నీటి కనెక్షన్, ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నాయని ఆయన చెప్పారు. నేటి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ గృహాలకు నీటిని నరఫరా చేయడంలో ఇది సహాయపడుతుందని అన్నారు.

"మహిళా సాధికారత అనేది ఓటు బ్యాంకు గా కాకుండా, జాతీయ పునర్నిర్మాణం, జాతీయ సంక్షేమం లక్ష్యం" అని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. ఇటీవల ఆమోదించిన 'నారీశక్తి వందన్ అధ్నియం' గురించి ప్రస్తావిస్తూ, "మోదీ హామీ అంటే అన్ని హామీల నెరవేర్పు హామీ" అని ప్రధాని అన్నారు. దేశాభివృద్ధి ప్రయాణంలో మాతృశక్తి మరింతగా భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

"ఆధునిక మౌలిక సదుపాయాలు, పటిష్టమైన శాంతిభద్రతలు రైతులకు, పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుస్తాయి", "అయితే రాష్ట్రంలో అభివృద్ధి వ్యతిరేక ప్రభుత్వం ఉనికితో రెండు వ్యవస్థలు కుప్పకూలాయి" అని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. అభివృద్ధి నిరోధక ప్రభుత్వం కూడా నేరాలకు, బుజ్జగింపులకు దారితీస్తుం దని, తద్వారా గూండాలు, నేరగాళ్లు, అల్లరి మూకలు, అవినీతిపరులకు స్వేచ్ఛని వ్వడం వల్ల మహిళలు, దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులపై అఘాయి త్యాలు పెరిగిపోతున్నాయని ఆయన పేర్కొన్నా రు. ఇలాంటి అభివృద్ధి వ్యతిరేక అం శాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మధ్యప్రదేశ్ ప్రజలను ప్రధాని కోరారు.

అణగారిన వారికి ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావిస్తూ, "ప్రతి తరగతి, ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని అందించడానికి మా ప్రభుత్వం అంకితం చేయబడింది. ఎవరూ పట్టించుకోని వారిని మోదీ పట్టించుకుంటారు, మోదీ వారిని ఆరాధిస్తారు. ఆధునిక పరికరాలు, సాధారణ సంకేత భాష అభివృద్ధి వంటి దివ్యాంగుల కోసం చర్యలను ఆయన ప్రస్తావించారు. ఈరోజు గ్వాలియర్‌లో దివ్యాంగ్ అథ్లెట్ల కోసం కొత్త క్రీడా కేంద్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా దశాబ్దాలుగా చిన్న రైతులు నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా దేశంలోని ప్రతి చిన్న రైతు ఖాతాలకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.28 వేలు పంపిందని ప్రధాన మంత్రి తెలియ జేశారు. మన దేశంలో ముతక ధాన్యాలు పండించే చిన్న రైతులు 2.5 కోట్ల మంది ఉన్నారు. "ఇంతకుముందు ముతక ధాన్యాలు పండించే చిన్న రైతుల గురించి ఎవరూ పట్టించుకోలేదు. భారతీయ ఆహారానికి మిల్లెట్‌కు గుర్తింపునిచ్చి, ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్‌లకు తీసుకెళ్తున్నది మన ప్రభుత్వమే" అని ఆయన అన్నారు.

కుమ్మర్, లోహర్, సుతార్, సునార్, మలాకర్, దర్జి, ధోబీ, చెప్పులు కుట్టేవారు, క్షురకులకు ప్రయోజనం చేకూర్చే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన గురించి ప్రధాన మంత్రి మాట్లాడారు. సమాజంలోని ఈ వర్గం వెనుకబడిపోయిందని ప్రధాన మంత్రి ఎత్తిచూపుతూ, "వారిని ముందుకు తీసుకురావడానికి మోడీ భారీ ప్రచారాన్ని ప్రారంభించారు" అని అన్నారు. శిక్షణకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని, ఆధునిక పరికరాల కోసం రూ.15వేలు అందజేస్తుందని తెలిపారు. లక్షలాది రూపాయల చౌకగా రుణాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. 'విశ్వకర్మల రుణానికి మోదీ గ్యారంటీ తీసుకున్నారు' అని ఆయన అన్నారు.

డబుల్ ఇంజన్ ప్రభుత్వం భవిష్యత్తు-ఆధారిత విధానాన్ని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. మధ్యప్రదేశ్‌ను దేశంలోని అగ్ర రాష్ట్రాలలోకి తీసుకురావడానికి నిబద్ధతను పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్రమంత్రులు శ్రీ నరేంద్ర సింగ్ తోమర్, డాక్టర్ వీరేంద్ర కుమార్, జ్యోతిరాదిత్య సింధియా, పార్లమెంట్ సభ్యులు, మధ్యప్రదేశ్ ప్రభుత్వ మంత్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయపు పన్ను శాఖ యొక్క ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో 30 లక్షలకు పైగా ఆడిట్ నివేదికలు దాఖలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:పన్ను ఆడిట్ నివేదికల (టీ ఏ ఆర్) దాఖలుకు సంబంధించి 30 సెప్టెంబర్ 2023న గడువు తేదీ ముగిసే లోగా ఏ వై 2023-24 కోసం 29.5 లక్షల పన్ను ఆడిట్ నివేదికలతో సహా 30.75 లక్షల కంటే ఎక్కువ ఆడిట్ నివేదికలు ఫారమ్ నం. 29బీ, 29సీ, 10సీ సీ బీ మొదలైన ఇతర ఆడిట్ నివేదికలు నిర్ణీత వ్యవధిలో ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో దాఖలు చేయబడ్డాయి.

పన్ను చెల్లింపుదారులకు సౌకర్యాలు కల్పించేందుకు విస్తృతమైన కార్యక్రమాలను చేపట్టారు. గడువు తేదీలోపు పన్ను ఆడిట్ నివేదికలు మరియు ఇతర ఆడిట్ ఫారమ్‌లను దాఖలు చేయడానికి పన్ను చెల్లింపుదారులకు అవగాహన కల్పించడానికి ఆదాయపు పన్ను పోర్టల్‌లోని సమాచార సందేశాలతో పాటు ఇ-మెయిల్‌లు, ఎస్ ఎం ఎస్ లు, సోషల్ మీడియా ద్వారా దాదాపు 55.4 లక్షల చేరువలు జరిగాయి. మార్గదర్శకాలను అందించడానికి ఆదాయపు పన్ను పోర్టల్‌లో వివిధ వినియోగదారు అవగాహన వీడియోలు అప్‌లోడ్ చేయబడ్డాయి. గడువు తేదీలోపు ఆడిట్ నివేదికలను దాఖలు చేయడంలో పన్ను చెల్లింపుదారులు మరియు పన్ను నిపుణులకు ఇటువంటి సమిష్టి ప్రయత్నాలు సహాయకారిగా పనిచేశాయి.

ఇ-ఫైలింగ్ పోర్టల్ ట్రాఫిక్‌ను విజయవంతంగా నిర్వహించింది. పన్ను చెల్లింపుదారులకు మరియు పన్ను నిపుణులకు ఆడిట్ నివేదికలను దాఖలు చేయడానికి నిరంతర అనుభవాన్ని అందిస్తుంది. ఈ మృదువైన దాఖలు అనుభవాన్ని సోషల్ మీడియాతో సహా వివిధ ప్లాట్‌ఫాంలలో నిపుణులు ప్రశంసించారు.

సెప్టెంబరు, 2023లో పన్ను చెల్లింపుదారుల నుండి సుమారు 2.36 లక్షల సందేహాల నివృత్తి లో, పన్ను చెల్లింపుదారులు మరియు పన్ను నిపుణులకు ముందస్తుగా ఇ-ఫైలింగ్ హెల్ప్‌డెస్క్ బృందం మద్దతునిస్తుంది, ఇందులో ఏవైనా సంక్లిష్టతలను పరిష్కరించడంలో వారికి సహాయపడుతుంది. ఇన్‌బౌండ్ కాల్‌లు, అవుట్‌బౌండ్ కాల్‌లు, లైవ్ చాట్‌లు, వెబెక్స్ మరియు కో-బ్రౌజింగ్ సెషన్‌ల ద్వారా హెల్ప్‌డెస్క్ నుండి మద్దతు అందించబడింది. హెల్ప్‌డెస్క్ బృందం ఆన్‌లైన్ రెస్పాన్స్ మేనేజ్‌మెంట్ ద్వారా డిపార్ట్‌మెంట్ యొక్క ట్విట్టర్ హ్యాండిల్‌లో స్వీకరించిన ప్రశ్నల పరిష్కారానికి కూడా మద్దతు ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులు/వాటాదారులను సంప్రదించడం ద్వారా, వివిధ సమస్యలపై వారికి నిజ-సమయ ప్రాతిపదికన సహాయం అందించడం కోసం పన్ను నిపుణులకు మార్గనిర్దేశం చేసేందుకు ఆడిట్ ఫారమ్‌ల దాఖలుకు సంబంధించిన వివిధ వెబ్‌నార్లు నిర్వహించబడ్డాయి.పన్ను నిపుణులు మరియు పన్ను చెల్లింపుదారుల మద్దతు కు డిపార్ట్‌మెంట్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

ఇల్లు రాలేదని అధైర్య పడొద్దు..

డబుల్ బెడ్‌రూం ఇండ్లు రాని వారు అధైర్య పడొద్దని మంత్రి చామకూర మల్లారెడ్డి సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విడుతల వారీగా ఇండ్లు కేటాయించే ందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లల్లో 10 శాతం ఇండ్లను స్థానికులకు కేటాయించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ రాజమల్లయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సంబురంగా ఇండ్ల పట్టాల పంపిణీ

అహ్మద్‌గూడలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాల పంపిణీ సంబురంగా జరిగింది. మల్కాజ్‌గిరి, అంబర్‌పేట నియోజకవర్గాల నుంచి లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. అధికారులు లబ్ధిదారులకు ఇబ్బంది కల్గకుండా కౌంటర్లను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఇండ్లను కేటాయించారు. దూరం ప్రాంతాల నుంచి వచ్చే వారికి భోజన, రవాణా సదుపాయాలు కల్పించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయి

-మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 3: ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ అందుతాయని కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఇన్‌చార్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో నగరంలో ప్రజలకు తాగునీటిని ట్యాంకర్ల ద్వారా అందజేశారని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీమేరకు ఇంటింటికీ నల్లా కనెక్షన్‌ల ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నామని అన్నారు.

గతంలో కరెంటు కష్టాలు ఉండేవని, విద్యుత్ కోతలతో పరిశ్రమలకు విద్యుత్ హాలీడేలు ఇచ్చేవారని అన్నా. దీంతో కార్మికులు ఉపాధి దొరకక పస్తులు పడుకున్న సంఘటనలు ఉన్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రం అభివృద్ధిచేందాలంటే విద్యుత్ సరఫరా ముఖ్యమని గుర్తించి నిరంతం విద్యుత్ సరఫరా చేస్తున్నారని అన్నారు. మల్కాజిగిరి ప్రజలకు భరోసా ఇస్తున్నామని, ఎవరికీ బయపడాల్సిన అవసరం లేదని అన్నారు. సీఎం కేసీఆర్ కారు గుర్తుకు ప్రజలు ఓటు వేశారని, ఎవరికి వ్యక్తిగతంగా ఓట్లు పడవని అన్నారు.

ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయని, దుండిగల్‌లోని అరుంధతి దవాఖానలో ఉచితంగా చికిత్సలు అందజేస్తున్నాయని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మారుతున్న రాజకీయ పరిణామాలలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపనులను చేసి కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, అందరినీ పార్టీ గుర్తిస్తుందని అన్నారు. కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, అనిల్‌కిశోర్, నంది నర్మలరెడ్డి, శోభన్, మహాదేవి, శ్రవన్‌గౌడ్, పూదారి రాజేష్‌కన్న, రాజేందర్, మోసిన్, చంద్రశేఖర్, ఢిల్లీ పరమేశ్, బీఎన్ రాజు, మల్లేశ్, జామ మహేందర్, కే రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న సీఎం కేసీఆర్ మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నా రు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గంలోని ప్రతి డివిజన్‌లో సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా సీఎం కేసీఆర్ పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వస్తున్న ప్రతిపక్ష నాయకుల మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రజలకు అ

దివ్యాంగుల హక్కులు..చట్టాలు. అమలు చేసేందుకు గంగారాం మౌన దీక్ష

-మద్దతు పలికిన ఐపిసి జాతీయ అధ్యక్షురాలు దివ్యాంగన్ విభాగం ఉదయలక్ష్మి

హైదరాబాద్ అక్టోబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అక్టోబర్ గాంధీ జయంతి పురస్కరించుకొని దివ్యాన్గుల హక్కులు .. చట్టాలు అమలు..... సమస్యల పక్రిస్కారం కోసం ఫెడ్ చేర్మన్ ఎం.గంగారాం శాంతియుతంగా మౌన దీక్ష చేపట్టారు.ఈ మౌన దీక్ష కు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ దివ్యంగ్జన్ విభాగం జాతీయ అధ్యక్షురాలు ఎస్ ఎన్. ఉదయలక్ష్మి పార్టీ తరపున పార్టీ నాయకులతో సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో ఒక తీవ్ర దివ్యాంగురాలికిజాతీయ స్థాయి లో ఉన్నత పోస్ట్ ఇచ్చి గౌరవించిన పార్టీ అధ్యక్షుడు కేబి శ్రీధర్ పేరు సుస్థిరంగా నిలుస్తుందని అన్నారు. గంగారాం. నాగభూషణం దివ్యాంగుల హక్కుల కోసంపూరించిన శంఖారావం రాబోయే ఎన్నికలకునాంది పలుకుతోంది అన్నారు..వివిధ డివ్యాంగ్ సంఘాలు నాయకులు వివిధ రాజకీయ నాయకులు గంగారాం నీఅభినందిం చారు.. పలువురు దివ్యాంగులుదివ్యంగుల సమస్యల గురుంచి చెప్పారు.ఈ కార్యక్రమానికి ఇండియన్ ప్రజా కాంగ్రెస్స్ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ విచ్చేసిగంగారాం కి శాంతి పోరాట దీక్షకిమద్దతు తెలుపుతూ దివ్యాంగులకుతమ పార్టీ అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమా నికి ఐపిసి నాయకులు హాజరు అయ్యారు.

6న ఢిల్లీ పర్యటనకు ఏపీ సీఎం జగన్

అమరావతి, అక్టోబర్ 3:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 6వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు ఆయన ఢిల్లీలో ఉండే అవకాశముంది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఏపీ సీఎం వైఎస్ జగన్ తొలిసారిగా ఢిల్లీ వెళ్తున్నారు.

ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం జగన్ ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రులతో భేటీ అయ్యే అవకాశం ఉంది. మరో వైపు ఏపీ రాష్ట్రానికి సంబంధించిన నిధుల విషయమై వీరిద్దరితో చర్చించనున్నారు. రాష్ట్రానికి చెందిన సమస్యలపై కేంద్రమంత్రులతో ఏపీ సీఎం వైఎస్ జగన్ చర్చించే అవకాశముంది. రెండు రోజుల పాటు సీఎం జగన్ న్యూఢిల్లీలోనే ఉంటారని సమాచారం.

కార్యకర్తలే మా బలం..బలగం

-కార్యకర్తలు లేకుంటే నాయకులు లేరు

-కష్టపడి పని చేయండి...కారు గుర్తును గెలిపించండి

-వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ చల్మెడ లక్ష్మీ నరసింహా రావు...

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 3:(నేటి నిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ×చల్మెడ లక్ష్మీ నరసింహా రావు× నివాసంలో మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ పట్టణ శాఖ అధ్యక్షుడు పుల్కం రాజు అధ్యక్షతన పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ కార్యకర్తలే మా బలం, బలగమని, కార్యకర్తలు లేకుంటే నాయకులు లేరని అన్నారు. మల్కపేట బిడ్డగా వేములవాడ అడ్డాగా మీ ముందుకు వస్తున్నానని, ఓట్ల కొరకు అబద్ధాలు చెప్పేది లేదని, ప్రజలను మభ్యపెట్టేది లేదని స్పష్టం చేశారు.అభివృద్ధి చేసేందుకే మీ ముందుకు వస్తున్నానని,వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో యాదాద్రి వలె రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని, కష్టపడి పని చేసి, కారు గుర్తు గెలుపుకు కృషి చేయండని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడం, వేములవాడ గడ్డపై మరోసారి బి.ఆర్.ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు వెళ్దామని అన్నారు.

తమ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, మేమంతా బి.ఆర్.ఎస్ పార్టీ కుటుంబ సభ్యులమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి-రాజు, జడ్పీ

మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు, రైతు బంధు సమితి పట్టణ అధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జడల లక్ష్మీ-శ్రీనివాస్, జోగిని శంకర్, సిరిగిరి చందు, బింగి మహేష్, గూడూరి లక్ష్మీ-మధు, గోలి మహేష్, నాయకులు గజనందరావు, పొలాస నరేందర్, కట్కూరి శ్రీనివాస్, నరాల దేవేందర్, కందుల క్రాంతి పాల్గొన్నారు.

ఈద్గా కోసం కొత్తపల్లి హవేలిలో భూమి కేటాయించడం హర్షణీయం

-ఎంఐఎం అధినేత అభ్యర్థనపై స్పందించి ఈద్గాకు 8ఎకరాలను కేటాయించిన మంత్రులు కేటీఆర్, కమలాకర్, వినోద్ కుమార్ లకు కృతజ్ఞతలు

-రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ను ఓడిస్తాం

-ఎంఐఎంపై బిజెపి నేతలు వేసిన నిందలు అబద్ధాలుగా తెలిపోయాయి

-అభివృద్ధి పనులు చేయించడంలో బండి సంజయ్ కంటే ఎంఐఎం కార్పొరేటర్ నయం

-ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్, అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీల ఫ్రెండ్లీ భాగస్వామ్యంలో.. తెలంగాణలో ఉన్న సబ్బండ వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యంగా, అన్ని రకాల న్యాయం జరుగుతుం దని.. ఈకోణంలోనే ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ అభ్యర్థన మేరకు కరీంనగర్ ముస్లింల కోసం ఈద్గాకు కొత్తపల్లి హవేలి శివార్లలో 8ఎకరాలు కేటాయించడం హర్షణీయమని, ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఇటీవలే కరీంనగర్ కు సంబంధించి 20అంశాలపై ఇటీవల హైదరాబాద్ ప్రగతి భవన్లో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మంత్రి కేటీఆర్ ల నేతృత్వంలో, మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో కరీంనగర్ ఎంఐఎం నేతలము కలిసి ప్రస్తావించామన్నారు. ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఇటీవలే కరీంనగర్ కు సంబంధించి 20అంశాలపై ఇటీవల హైదరాబాద్ ప్రగతి భవన్లో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మంత్రి కేటీఆర్ ల నేతృత్వంలో, మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో కరీంనగర్ ఎంఐఎం నేతలము కలిసి ప్రస్తావించామన్నారు. అనంతరం బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో తొమ్మిది డివిజన్లలో నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ కరీంనగర్ ముస్లిం డివిజన్ల అభివృద్ధి కోసం, ఎంఐఎం ప్రస్తావించిన 20 అంశాలను త్వరగా పూర్తిచేయడానికి కృషి చేస్తున్న మంత్రి కమలాకర్, ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ లను రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బిజెపి బండి సంజయ్ రాబోయే ఎన్నికల్లో ఎంపీకి, ఎమ్మెల్యేకు ఇలా దేనికి పోటీచేసిన ఎంఐఎం ఖచ్చితంగా ఓడిస్తుందని సవాల్ విసిరారు. మొన్నటి మిలాదున్నబి అంశంతో ఎంఐఎంకు ముడి పెట్టి బండి సంజయ్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి, లబ్ది పొందాలని కుట్రలు చేశారని ఆరోపించారు. పోలీసు విచారణలో బిజెపి నేతలు ఆరోపణలు చేసినవి శుద్ధ అబద్ధాలని తెలిపోయాయన్నారు. ఎంపీగా గెలిచి బండి సంజయ్ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలమయ్యాడని, బండి సంజయ్ తన నాలుగున్నర ఏండ్లలో తెచ్చిన ఎంపీ నిధుల కంటే, ఒక ఎంఐఎం కార్పొరేటర్ తన డివిజన్లో చేయించిన అభివృద్ధి పనులే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎంఐఎం పార్టీ మారిందన్నారు. 8, 22, 25, 26, 43, 44, 45, 51, 54 డివిజన్ల బాధ్యులకు హైదరాబాద్ దారుస్సలాం హెడ్ క్వార్టర్స్ నుండి వచ్చిన నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఎంఐఎం కోరిక మేరకు ఈద్గా కు భూమి కేటాయించడంపై ఎంఐఎం శ్రేణులు, నాయకులు దారుస్సలామ్ లో స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమరుద్దీన్, ఖాజా, ఇబ్రహీం, కార్పొరేటర్ శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అలిబాబా, వివిధ డివిజన్ల

పామాయిల్ సాగులో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ : మంత్రి నిరంజన్‌రెడ్డి

జోగుళాంబ గద్వాల, అక్టోబర్ 3: వెనుకబడిన ప్రాంతంలో ప్రతిష్టాత్మకమైన ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తూ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని విజయవర్ధనే ఆయిల్ మిల్లు ప్రాంగణంలో రూ.200 కోట్లతో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ సంస్థ నిర్మిస్తున్న పామాయిల్ కర్మాగార పనులకు మంగళవారం మంత్రి నిరంజన్‌రెడ్డి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలు పండడంతో 2003లో 95 ఎకరాలోల విజయ వర్ధనే ఆయిల్‌మిల్లు ఏర్పాటు చేయగా, ఆంధ్రా పాలకుల దాష్టీకానికి అనతికాలంలోనే ఫ్యాక్టరీ మూతపడిందని గుర్తుచేశారు. ఆ ఫ్యాక్టరీని ఆంధ్రా పాలకులు అమ్మకానికి పెడితే.. తాము ఉద్యమం చేస్తే వెనక్కి తగ్గారన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంతో ఎన్‌డీడీబీకి ఆయిల్‌మిల్లు అప్పుగా ఉన్న రూ.36 కోట్లలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద ప్రభుత్వం రూ.8.42 కోట్లను చెల్లించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పాం సాగువైపు రైతులను ప్రోత్సహి స్తున్నదన్నారు. రైతులకు ఎకరాకు రూ.50,900ను సబ్సిడీ కింద ఇస్తున్నదన్నారు. ఈ పంట సాగులో దేశంలో తెలంగాణనే నంబర్‌వన్‌లో ఉందన్నారు. వరి, గోధుమ సాగులో స్వామినాథన్ కొత్త వంగడాలను సృష్టించారన్నారు.

మన శాస్త్రవేత్తలను ప్రపంచం వెచ్చుకుంటే మనం మాత్రం గౌరవించుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నడిగడ్డలో ఏర్పాటుకానున్న కర్మాగారంలో గంటకు 30 టన్నుల పామాయిల్ గెలలను క్రష్ చేయొచ్చని పేర్కొన్నారు. పంటసాగు పెరిగే కొద్దీ క్రషింగ్ సామర్థ్యం పెంచుకోవచ్చాన్నారు. కర్మాగారం ఏర్పాటుతో ప్రత్యక్షంగా 400, పరోక్షంగా 1400 మందికి ఉపాధి లభిస్తుందన్నారు.టెక్నికల్ ఉద్యోగులు తప్పా అందరిని ఈ ప్రాంతం వారినే నియమిస్తామన్నారు. రాష్ట్రంలోని 12 ప్రాంతాల్లో పామాయిల్ కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉద్యానవన శాఖ అదనపు కమిషనర్ నరోజిని, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆయిల్‌ఫెడ్ ఎండీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

విజయబాయిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయభాయి ఇటీవల విష జ్వరంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కొనిజర్ల మండల ఎంపీపీ గోసు మధు ఆమెని పరామర్శించడం జరిగింది.

వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల పుల్లయ్య, తనికెళ్ళ ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, కొనిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు వైరా మార్కెట్ మాజీ చైర్మన్ బానోత్ నరసింహారావు, చల్లగొండ సురేష్, కొనకంచి వోష, సురభి వెంకటప్పయ్య, చింతనిప్పు విశ్వనాథం, బండారు శీను, సవల ముత్తయ్య, జాన్ పాషా (గన్), ఇజ్జగాని శివ, తేజవత్ మదన్, కనగంటి రావు, తుళ్లూరి నవీన్, తుప్పుతీ కృష్ణయ్య, పటేల్, కాశీమల్ల సతీష్, కాశీమల్ల సుధాకర్, తంబల రాములు, కోనకాల జయరాజ్ తదితరులున్నారు.

హరీష్ రావుకి టీఎన్జీఓ రాష్ట్రనాయకత్వం వినతి

ఖమ్మం, అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): ఈరోజు టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, జగదీశ్వర్ ల సారథ్యంలో మంత్రి హరీష్ రావుని కలవడం జరిగింది.

సీఎం నిర్ణయంపై ఉద్యోగుల్లో పలు జిల్లాల నాయకత్వం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఉద్యోగసంఘాలను సంప్రదించకుండా ఐఆర్ ప్రకటించటం పట్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్ రావు ఈహెచ్ఎస్ స్కీంతో పాటు 2డిఏలు కూడా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ తో చర్చించి ఐఆర్ పెంపు విషయమై పునరాలోచన చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యోగులు సమన్వయం పాటించాలని కోరారు.

తదుపరి రాజేందర్ మాట్లాడుతూ...ఐఆర్ ప్రకటనపై ముఖ్యమంత్రిని కలిసి సమీక్ష చేయవలసిందిగా కోరుతామని ఉద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి విక్రమ్ రెడ్డి, గజ్వేల్ తాలూకా అధ్యక్షులు లింగం, సిద్దిపేట యూనిట్ కార్యదర్శి బండారి పవన్ కుమార్, నీటిపారుదలశాఖ సిద్దిపేట జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా కోసం కొత్తపల్లి హవేలిలో భూమి కేటాయించడం హర్షణీయం

-ఎంఐఎం అధినేత అభ్యర్థనపై స్పందించి ఈద్గాకు 8ఎకరాలను కేటాయించిన మంత్రులు కేటీఆర్, కమలాకర్, వినోద్ కుమార్ లకు కృతజ్ఞతలు

-అభివృద్ధి పనులు చేయించడంలో బండి సంజయ్ కంటే ఎంఐఎం కార్పొరేటర్ నయం

-ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్, అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీల ఫ్రెండ్లీ భాగస్వామ్యంలో.. తెలంగాణలో ఉన్న సబ్బండ వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యంగా, అన్ని రకాల న్యాయం జరుగుతుం దని.. ఈకోణంలోనే ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ అభ్యర్థన మేరకు కరీంనగర్ ముస్లింల కోసం ఈద్గాకు కొత్తపల్లి హవేలి శివార్లలో 8ఎకరాలు కేటాయించడం హర్షణీయమని, ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఇటీవలే కరీంనగర్ కు సంబంధించి 20అంశాలపై ఇటీవల హైదరాబాద్ ప్రగతి భవన్లో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మంత్రి కేటీఆర్ ల నేతృత్వంలో, మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో కరీంనగర్ ఎంఐఎం నేతలము కలిసి ప్రస్తావించామన్నారు. ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం తరపున, కరీంనగర్ ముస్లిం సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో తొమ్మిది డివిజన్లలో నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ కరీంనగర్ ముస్లిం డివిజన్ల అభివృద్ధి కోసం, ఎంఐఎం ప్రస్తావించిన 20 అంశాలను త్వరగా పూర్తిచేయడానికి కృషి చేస్తున్న మంత్రి కమలాకర్, ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ లను రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బిజెపి బండి సంజయ్ రాబోయే ఎన్నికల్లో ఎంపీకి, ఎమ్మెల్యేకు ఇలా దేనికి పోటీచేసిన ఎంఐఎం ఖచ్చితంగా ఓడిస్తుందని సవాల్ విసిరారు. మొన్నటి మిలాదున్నబి అంశంతో ఎంఐఎంకు ముడి పెట్టి బండి సంజయ్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి, లబ్ది పొందాలని కుట్రలు చేశారని ఆరోపించారు. పోలీసు విచారణలో బిజెపి నేతలు ఆరోపణలు చేసినవి శుద్ధ అబద్ధాలని తెలిపోయాయన్నారు. ఎంపీగా గెలిచి బండి సంజయ్ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలమయ్యాడని, బండి సంజయ్ తన నాలుగున్నర ఏండ్లలో తెచ్చిన ఎంపీ నిధుల కంటే, ఒక ఎంఐఎం కార్పొరేటర్ తన డివిజన్లో చేయించిన అభివృద్ధి పనులే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎంఐఎం పార్టీ మారిందన్నారు. 8, 22, 25, 26, 43, 44, 45, 51, 54 డివిజన్ల బాధ్యులకు హైదరాబాద్ దారుస్సలాం హెడ్ క్వార్టర్స్ నుండి వచ్చిన నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఎంఐఎం కోరిక మేరకు ఈద్గా కు భూమి కేటాయించడంపై ఎంఐఎం శ్రేణులు, నాయకులు దారుస్సలామ్ లో స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమరుద్దీన్, ఖాజా, ఇబ్రహీం, కార్పొరేటర్ శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అలిబాబా, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా రోగులకు సేవలు

ఖమ్మం, అక్టోబర్ 3, 2023: తలసేమియాతో బాధపడుతున్న రోగులకు ఖమ్మంలోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ (టీఎస్సీఎస్) తిరుగులేని సేవలు అందిస్తోందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ తెలిపారు.

తలసేమియా రోగులకు మద్దతు, సంరక్షణ కోసం మా మిషన్ అద్భుతమైన పురోగతిని సాధిస్తోందన్నారు. ప్రస్తుతం రోగుల సంఖ్య 355 మందని తెలిపారు. లాభాపేక్షలేని ఈ సంస్థ జన్యు రక్త రుగ్మతతో బాధపడుతున్న వారికి ఆశాకిరణంగా మారిందని తెలిపారు. ఆగస్టు నెలలో ఖమ్మం నుంచి ఆరుగురు రోగులు కొత్తగా పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. మొత్తం రోగులలో 6269 మంది రక్తమార్పిడిని పొందగా, 1974 మంది శ్రద్ధగా పర్యవేక్షించడం, తనిఖీ చేయడం ద్వారా రోగుల సంరక్షణ పట్ల ఉన్న అంకితభావాన్ని తెలుపుతుందన్నారు. టీఎస్సీఎస్ తగినంత రక్త సరఫరాకు కట్టుబడి ఉందన్నారు. ఆగస్టులో కల్లూరులో దాతల నుంచి 52 యూనిట్లు, కోదాడలో 100 యూనిట్ల రక్తాన్ని సేకరించామని తెలిపారు. కోదాడ నుంచి 42 యూనిట్లు, ముదిగొండ నుంచి 27 యూనిట్లు, అశ్వాపురం నుంచి 36 యూనిట్లు సేకరించామన్నారు. ప్రాణాలను రక్షించే రక్తమార్పిడిని అంతరాయం లేకుండా కొనసాగించనున్నామని తెలిపారు. ఇది కేవలం ఆరోగ్య సంరక్షణ ప్రదాత మాత్రమే కాదని, తలసేమియా రోగులకు, వారి కుటుంబాలకు జీవనాధారం కూడా అన్నారు. రుగ్మతపై అవగాహన కల్పించడంలోనూ ఉచిత సేవలను అందించడంలోనూ స్థిరమైన రక్త సరఫరాను నిర్వహించడంలోనూ అవిశ్రాంత కృషి ఉందన్నారు. ఇందుకు సహకరించిన దాతలు, వాలంటీర్లు, ఆరోగ్య సంరక్షణ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు సమాజం నుంచి మద్దతు అద్భుతంగా ఉందన్నారు. తలసేమియాకు వ్యతిరేకంగా పోరాటం కోసం మరింత మంది ముందుకు రావాలని, రక్తదానం చేయాలని కోరారు. ఈ మిషన్‌కు మద్దతు ఇవ్వాలన్నారు.

ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిరక్షించాలి

- సమ్మెకు మద్దతు తెల్పిన కెవిపిఎస్ జిల్లా నేతలు

ఖమ్మం, అక్టోబర్ 3:(నేటినిజం ప్రతినిధి): ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని కెవిపిఎస్ జిల్లా బృందం సందర్శించి ఆశా వర్కర్ల న్యాయమైన పోరాటానికి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ...కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో కూడా గ్రామాలలో ప్రజలకు ధైర్యసహసాలతో సేవలు అందించిన ఘనత ఆశా వర్కర్లకు చెందుతుందని ఇటువంటి ఆశా వర్కర్లకు ప్రభుత్వ వేతనం కింద 18500 రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ ఆరోగ్య బీమా కల్పించాలని, టిఎ, డిఎలు చెల్లించాలని ప్రభుత్వ పథకాల్లో వారికి ప్రాధాన్యత కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు అన్ని జిల్లాలలో సంఘీభావం తెలుపడం జరుగుతుందని, భవిష్యత్తులో ఆశా వర్కర్స్ చేసే కార్యక్రమాలకు కెవిపిఎస్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్ష కార్యక్రమాల్లో కూడా పాల్గొంటామని కార్మికులకు భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు మంగ, కెవిపిఎస్ నగర నాయకులు బోట్ల సాగర్, నకరికంటి చిరంజీవి, నారపోగు నాగేశ్వరరావు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.